


TG/TEL/25/A3731

# నిజం

దృష్టి తెలుగు న్యూస్



WANTED

రిపోర్టర్లు కావలెను

దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోని అన్ని జిల్లా కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను

ఆయా జిల్లాల్లోని రాజకీయాలు, ఇతర అంశాలపై లోతైన విశ్లేషణలు రాయగల సామర్థ్యం ఉండాలి, అనుభవం గల వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

సెల్: 9247842354



హైదరాబాద్ ఎడిటర్: వరుదు సుజాత సంపుటి:-1 సంచిక:-218 పేజీలు:-4 మంగళవారం 21-07-2026

SIMULTANEOUSLY PRINTED AT ADHILABAD I HYDERABAD |NALGONDA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | WARANGAL | MANGALAGIRI | NELLORE | NIZAMABAD | ANANTAPUR | GUNTUR| KADAPA | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM


## పాకిస్థాన్‌ను చుట్టుముట్టిన ఆర్థిక సంక్షోభం

కోరలు చాస్తున్న పేదరికం

- పాకిస్థాన్‌లో ప్రమాదకర స్థాయికి చేరిన పేదరికం
- గడిచిన ఆరేళ్లలో 21.8శాతం నుంచి 28.9శాతానికి పెరిగిన వైనం
- పట్టణాలతో పోలిస్తే గ్రామాల్లోనే ఎక్కువ ప్రభావం
- అధిక ద్రవ్యోల్బణం, ఆర్థిక సంక్షోభాలే ప్రధాన కారణాలు
- వృద్ధి ఫలాలు సంపన్నులకే.. పేదలకు తప్పని కష్టాలు




దాయాది దేశం పాకిస్థాన్‌ను పేదరికం చుట్టుముడుతోంది. గడిచిన ఆరేళ్లలో దేశ ఆర్థిక వ్యవస్థ తీవ్ర ఒడిదొడుకులకు లోనుకావడంతో- మిగతా 2 లో

## పశ్చిమాసియా యుద్ధంలో మునిగిన ప్రపంచం

హర్మూజ్, సూయజ్ వ్యాపారానికి పెను ముప్పు!

- హర్మూజ్ ద్వారా చమురు రవాణా రెండొంతులకు పునరుద్ధరణ
- రవాణా పూర్తిగా నిలిచిపోయిందనే వాదనలను కొట్టిపారేసిన అమెరికా
- జోర్డాన్‌లోని అమెరికా బేస్‌పై ఇరాన్ దాడి, ఇద్దరు యూఎస్ సైనికుల మృతి
- సూయజ్ కాలువను మూసివేయడానికి ఇరాన్ ప్రయత్నం?
- యుద్ధం కారణంగా విపరీతంగా పెరిగిన పెట్రోల్, డీజిల్ ధరలు



పశ్చిమాసియాలో ముదురుతున్న యుద్ధం ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు గుండెకాయ లాంటి చమురు రవాణా మార్గాలను ప్రమాదంలోకి - మిగతా 2 లో

## తెలంగాణకు కొత్త మెట్రో

ప్రాజెక్టులకు అనుమతులపై కేంద్రమంత్రి కీలక వ్యాఖ్యలు




- తెలంగాణలో కొత్త మెట్రో రైలు ప్రాజెక్టులకు అనుమతి ఇవ్వలేదని కేంద్రం స్పష్టం
- రాజ్యసభలో ఎంపీ ప్రశ్నకు కేంద్ర మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ రాతపూర్వక సమాధానం
- హైదరాబాద్ మెట్రో ఫేజ్-1కు రూ.1,204 కోట్లు ఇచ్చామని వెల్లడి
- ఏపీలో ఎలాంటి మెట్రో ప్రాజెక్టులు అమలులో లేవని స్పష్టీకరణ

తెలంగాణలో కొత్తగా ఎటువంటి మెట్రో రైలు ప్రాజెక్టులకు అనుమతులు మంజూరు చేయలేదని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది.- మిగతా 2 లో

## తిరుమలకు భారీగా భక్తుల రాక

31 కంపార్ట్‌మెంట్లు ఫుల్



- తిరుమలలో కొనసాగుతున్న భక్తుల రద్దీ
- వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లోని 31 కంపార్ట్‌మెంట్లు పూర్తి
- శ్రీవారి సర్వదర్శనానికి సుమారు 18 గంటల సమయం
- ఆదివారం రూ. 4.05 కోట్లుగా నమోదైన హుండీ ఆదాయం
- నిన్న శ్రీవారిని దర్శించుకున్న 90,956 మంది భక్తులు

తిరుమల శ్రీవారి దర్శనానికి భక్తులు పోటెత్తుతున్నారు. గత కొన్ని - మిగతా 2 లో

# ఢిల్లీలో విద్యార్థులపై లాఠీచార్జ్

కేంద్రంపై సీఎం రేవంత్ రెడ్డి ఫైర్

- ఢిల్లీలో నీట్ విద్యార్థుల ఆందోళనపై పోలీసుల లాఠీఛార్జ్
- కేంద్ర ప్రభుత్వ వైఖరిని తీవ్రంగా ఖండించిన సీఎం రేవంత్ రెడ్డి
- ప్రశ్నిస్తున్న యువతపై దాడులు బీజేపీ భయానికి నిదర్శనమన్న సీఎం
- కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని డిమాండ్
- విద్యార్థులకు అండగా ఉంటానని స్పష్టం చేసిన రేవంత్




నీట్-యూజీ 2026 పరీక్ష నిర్వహణలో చోటుచేసుకున్న అవకతవకలపై దేశ రాజధాని ఢిల్లీలో నిరసన తెలుపుతున్న విద్యార్థులపై పోలీసుల చర్యను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. శాంతియుతంగా

## స్కైరూట్ విజయం వేళ రాహుల్ వయసుపై

# ప్రధాని మోదీ చురకలు


- ప్రైవేట్ రాకెట్ ప్రయోగించిన యువతను ప్రశంసించిన ప్రధాని మోదీ
- రాహుల్ గాంధీ వయసును ఉద్దేశించి పరోక్షంగా సెటైర్లు
- స్కైరూట్ బృందం సగటు వయసు 28 అని వెల్లడి
- తాను మాట్లాడుతోంది 56 ఏళ్ల యువకుడి గురించి కాదన్న ప్రధాని




పార్లమెంట్ వర్షాకాల సమావేశాల ప్రారంభానికి ముందు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీపై పరోక్షంగా విమర్శలు గుప్పించారు. భారత్‌లో తొలి ప్రైవేట్ ఆర్బిటల్ రాకెట్‌ను విజయవంతంగా

## ఉక్రెయిన్‌లో కార్గో నౌకపై దాడి

నలుగురు భారతీయులతో సహా పలువురు మృతి



- ఉక్రెయిన్‌లోని ఒడెస్సా సమీపంలో పౌర నౌకపై క్షిపణి దాడి
- ధాన్యం లోడుతో వెళుతున్న పౌర కార్గో నౌక లక్ష్యంగా దాడి
- దాడిలో మరో భారతీయుడికి తీవ్ర గాయాలు

ఉక్రెయిన్‌లోని ఒడెస్సా నౌకాశ్రయం సమీపంలో పెను విషాదం చోటుచేసుకుంది. - మిగతా 2 లో

## విద్యార్థులపై లాఠీచార్జ్ స్పందించిన రాహుల్ గాంధీ



- పరీక్షల్లో అక్రమాలపై ఢిల్లీలో విద్యార్థుల భారీ నిరసన
- పార్లమెంట్ వైపు వెళుతున్న ఆందోళనకారులపై పోలీసుల లాఠీచార్జ్
- విద్యార్థులపై దాడి అప్రజాస్వామికమని రాహుల్ గాంధీ తీవ్ర విమర్శ
- కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని నిరసనకారుల డిమాండ్

పరీక్షల్లో జరుగుతున్న అక్రమాలకు వ్యతిరేకంగా పార్లమెంట్ ముట్టడికి యత్నించిన - మిగతా 2 లో

## దశాబ్దాల మొండి సమస్యకు మంత్రి నారా లోకేశ్ శాశ్వత పరిష్కారం



- మంగళగిరిలో దశాబ్దాల ఇంటి స్థలాల సమస్యకు మంత్రి లోకేశ్ పరిష్కారం
- 'మన ఇల్లు -- మన లోకేశ్' కింద రెండో విడతలో 3 వేల మందికి పట్టాల పంపిణీ
- ఈ నెల 21, 22 తేదీల్లో లబ్ధిదారులకు పట్టాలు అందించనున్న మంత్రి
- నిషేధిత జాబితాలోని భూములకు ఎంజాయ్‌మెంట్ సర్టిఫికెట్లు జారీ
- సుమారు రూ.1,000 కోట్ల విలువైన భూములకు పేదలకు శాశ్వత హక్కులు


ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ, మంగళగిరి నియోజకవర్గంలో దశాబ్దాలుగా నెలకొన్న జఠిలమైన భూ సమస్యకు రాష్ట్ర ఐటీ, - మిగతా 2 లో

## ఏపీలో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు

# ప్రైవేటీకరణ చేస్తున్నారా?

సీఎం చంద్రబాబు సమాధానం ఇదే!

- సబ్-రిజిస్ట్రార్ ఆఫీసుల ప్రైవేటీకరణ వార్తలు అవాస్తవమన్న చంద్రబాబు
- పాస్‌పోర్ట్ సేవా కేంద్రాల మాదిరిగా రిజిస్ట్రేషన్ సేవా కేంద్రాలు అని వివరణ
- దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలని అధికారులకు సీఎం ఆదేశం
- ఉద్దేశపూర్వకంగా పిటిషన్లు వేసేవారిని గుర్తించాలని సూచన
- రాష్ట్రంలో 49% వర్షపాత లోటు.. ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి పెట్టాలి




రాష్ట్రంలో సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాలను ప్రైవేటీకరిస్తున్నారంటూ జరుగుతున్న ప్రచారంలో ఏమాత్రం వాస్తవం లేదని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రజలకు మరింత మెరుగైన,

## పదో తరగతి ఫెయిల్ గ్రేస్ మార్కులతో పాసయ్యా



- చదువుతో పేదరికాన్ని జయించవచ్చన్న మంత్రి నారాయణ
- పదో తరగతి ఫెయిల్ అయినా పట్టుదలతో పైకొచ్చానని వెల్లడి
- నెల్లూరులో ప్రతిభావంతులైన విద్యార్థులకు అవార్డుల ప్రదానం
- అవకాశాలను అందిపుచ్చుకోవాలని విద్యార్థులకు పిలుపు

చదువుతో పేదరికాన్ని జయించవచ్చని, కష్టపడితే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని ఏపీ - మిగతా 2 లో

TG/TEL/25/A3731
నిజం
దృష్టి తెలుగు న్యూస్
మంగళవారం 21-07-2026

## పదో తరగతి ఫెయిల్ గ్రేస్ మార్కులతో పాసయ్యా

మొదటిపేజీ తరువాయి – పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ అన్నారు. సోమవారం నెల్లూరు జిల్లాలో జరిగిన 'షైనింగ్ స్టార్ అవార్డ్స్ – 2026' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లాతో కలిసి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అవార్డులు, మెడల్స్, నగదు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మంత్రి స్ఫూర్తిదాయక ప్రసంగం చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి నారాయణ తన జీవితంలోని ఆసక్తికర విషయాలను విద్యార్థులతో పంచుకున్నారు. తాను పదో తరగతి ఫెయిల్ అయ్యానని, ఆ తర్వాత గ్రేస్ మార్కులతో పాస్ అయినట్లు వెల్లడించారు. ఆ వైఫల్యమే తనలో పట్టుదలను పెంచిందని, మూడేళ్ల డిగ్రీలో యూనివర్శిటీ టాపర్‌గా నిలిచి స్టాటిస్టిక్స్‌లో గోల్డ్‌మెడల్ సాధించానని గుర్తుచేసుకున్నారు. కష్టపడి చదివితేనే లక్ష్యాలను చేరుకోగలరని విద్యార్థులకు సూచించారు. చదువు పూర్తయ్యాక వీఆర్సీలో రూ.40 జీతానికి పార్ట్‌టైం లెక్చరర్‌గా పనిచేశానని, ప్రభుత్వ అధ్యాపకుడిగా అవకాశం వచ్చినా రాజీనామా చేసి, ట్యూషన్లు చెబుతూ కష్టపడి ఈ స్థాయికి వచ్చానని వివరించారు. యువనేత నారా లోకేశ్ ఆధ్వర్యంలో విద్యావ్యవస్థలో విప్లవాత్మక మార్పులు వస్తున్నాయని మంత్రి కొనియాడారు. ఈ మార్పులను, అందివస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

## తెలంగాణకు కొత్త మెట్రో

మొదటిపేజీ తరువాయి – సోమవారం రాజ్యసభలో కేంద్ర గృహ, పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ ఈ విషయాన్ని వెల్లడించారు. బీజేపీ ఎంపీ ఆర్. కృష్ణయ్య అడిగిన ప్రశ్నకు ఆయన రాతపూర్వక సమాధానం ఇచ్చారు. దేశవ్యాప్తంగా 26 నగరాల్లో 1,159 కిలోమీటర్ల మేర మెట్రో నెట్‌వర్క్ ఉందని మంత్రి తెలిపారు. హైదరాబాద్ మెట్రో రైల్ ఫేజ్–1ను రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ–ప్రైవేటు భాగస్వామ్యం (పీపీపీ) పద్ధతిలో అమలు చేసిందని, ఈ ప్రాజెక్టుకు వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ కింద కేంద్రం రూ.1,204 కోట్లు విడుదల చేసిందని పేర్కొన్నారు. ఇదే క్రమంలో పొరుగున ఉన్న ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం ఎటువంటి మెట్రో ప్రాజెక్టులు అమలులో లేవని, అందువల్ల కేంద్రం నుంచి ఆర్థిక సాయం అందించలేదని కూడా స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో మెట్రో ఫేజ్–2 విస్తరణ కోసం తెలంగాణ ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తున్న విషయం తెలిసిందే. శంషాబాద్ విమానాశ్రయం, ఐటీ హబ్స్, పాతబస్తీ మరియు శివారు ప్రాంతాలను కలుపుతూ పలు కారిడార్లలో విస్తరణ చేపట్టాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇందుకు సంబంధించిన వివరణాత్మక ప్రాజెక్ట్ నివేదికలను (డీపీఆర్) కూడా ఇప్పటికే కేంద్రానికి సమర్పించింది. ప్రాజెక్టు వ్యయాన్ని చెరిసగం పంచుకోవడానికి లేదా అవసరమైతే పూర్తి వ్యయాన్ని భరించడానికైనా సిద్ధంగా ఉన్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ఇదివరకే ప్రకటించింది. నగరంలో పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీని నియంత్రించేందుకు మెట్రో విస్తరణ అత్యవసరమని ప్రభుత్వం భావిస్తోంది. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికే కేంద్ర మంత్రులతో పలుమార్లు చర్చలు జరిపారు. అయితే, కేంద్ర ప్రభుత్వం తాజాగా చేసిన ప్రకటనతో కొత్త ప్రాజెక్టులకు సంబంధించిన తుది అనుమతులు ఇంకా పెండింగ్‌లోనే ఉన్నాయని స్పష్టమవుతోంది.c


## తిరుమలకు భారీగా భక్తుల రాక

మొదటిపేజీ తరువాయి – రోజులుగా కొనసాగుతున్న రద్దీ సోమవారం కూడా తీవ్రస్థాయిలో ఉంది. దీంతో వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లోని మొత్తం 31 కంపార్ట్‌మెంట్లు భక్తులతో పూర్తిగా నిండిపోయాయి. ప్రస్తుతం టోకెన్లు లేని సర్వదర్శనం భక్తులు స్వామివారిని దర్శించుకోవడానికి సుమారు 18 గంటల సమయం పడుతోందని తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అధికారులు తెలిపారు. నిన్న ఆదివారం (జులై 19) ఒక్కరోజే 90,956 మంది భక్తులు శ్రీవారిని దర్శించుకున్నారు. స్వామివారికి 33,046 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు. భక్తులు సమర్పించిన కానుకల ద్వారా హుండీ ఆదాయం రూ. 4.05 కోట్లుగా నమోదైంది. రద్దీకి అనుగుణంగా టీటీడీ విస్తృత ఏర్పాట్లు చేసింది. ఆదివారం నాడు టీటీడీ మొత్తం 4.44 లక్షల లడ్డూలను భక్తులకు విక్రయించింది. అదేవిధంగా, 2.94 లక్షల మంది భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేసింది. యాత్రికుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన వైద్య కేంద్రాల ద్వారా 3,708 మందికి వైద్య సేవలు అందించినట్లు టీటీడీ వెల్లడించింది. భక్తుల రద్దీ కొనసాగుతున్నందున, యాత్రికులు ఈ విషయాన్ని గమనించి తమ ప్రయాణాన్ని ప్రణాళిక చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

## విద్యార్థులపై లాఠీచార్జ్... స్పందించిన రాహుల్ గాంధీ

మొదటిపేజీ తరువాయి – విద్యార్థులపై పోలీసులు లాఠీఛార్జ్ చేయడం, బాష్పవాయువు ప్రయోగించడాన్ని ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తీవ్రంగా ఖండించారు. ఇది అత్యంత అప్రజాస్వామికమని, భారతీయ సంప్రదాయానికి విరుద్ధమని ఆయన కేంద్ర ప్రభుత్వంపై మండిపడ్డారు. సోమవారం పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభమైన తరుణంలో, కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) ఆధ్వర్యంలో వేలాది మంది విద్యార్థులు, యువకులు ఢిల్లీ వేదికగా నిరసన చేపట్టారు. నీట్ వంటి పోటీ పరీక్షల్లో వరుసగా చోటుచేసుకుంటున్న పేపర్ లీకేజీలు, ఇతర అక్రమాలపై వారు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ వైఫల్యాలకు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే రాజీనామా చేయాలని వారు డిమాండ్ చేశారు. జంతర్ మంతర్ నుంచి పార్లమెంట్ వైపు దూసుకెళ్లేందుకు ప్రయత్నించిన నిరసనకారులను పోలీసులు అడ్డుకున్నారు. ఈ క్రమంలో చోటుచేసుకున్న తోపులాటతో ఉద్రిక్తత నెలకొనగా, ఆందోళనకారులను చెదరగొట్టేందుకు పోలీసులు లాఠీఛార్జ్ చేసి, టియర్ గ్యాస్ ప్రయోగించారు. ఈ ఘటనపై రాహుల్ గాంధీ ఘాటుగా స్పందించారు. "ఢిల్లీ వీధుల్లో నిరసన తెలుపుతున్న వారు నేరస్థులు కాదు, తమ హక్కుల కోసం పోరాడుతున్న విద్యార్థులు. వారిపై బలప్రయోగం చేయడం తగదు" అని ఆయన హితవు పలికారు. దేశంలో 152 పేపర్ లీకేజీల వల్ల సుమారు 7.5 కోట్ల మంది విద్యార్థుల భవిష్యత్తు దెబ్బతిన్నా, ప్రభుత్వం మాత్రం బాధ్యులను కాపాడటానికే ప్రయత్నిస్తోందని ఆయన ఆరోపించారు.ద

## ఉక్రెయిన్‌లో కార్గో నౌకపై దాడి



మొదటిపేజీ తరువాయి – ధాన్యంతో వెళుతున్న ఒక పౌర కార్గో నౌకపై క్షిపణి దాడి చేయడంతో, నలుగురు భారతీయులతో సహా పలువురు ప్రాణాలు కోల్పోయారు. నల్ల సముద్రంలో పౌర నౌకల భద్రతకు పొంచి ఉన్న ముప్పును ఈ ఘటన మరోసారి స్పష్టం చేస్తోంది. కాగా, ఈ క్షిపణి దాడి చేసింది రష్యానే అని ఉక్రెయిన్ ఆరోపిస్తోంది. టర్కీకి చెందిన, గినియా–బిస్సావ్ పతాకంతో ప్రయాణిస్తున్న 'గోల్డెన్ లియో' అనే బల్క్ క్యారియర్ నౌక, జూలై 19న ఒడెస్సా పోర్టు నుంచి బయలుదేరిన కొద్దిసేపటికే ఈ దాడికి గురైంది. ప్రమాద సమయంలో నౌకలో మొత్తం 17 మంది సిబ్బంది ఉన్నారు. సహాయక బృందాలు కొందరిని రక్షించి ఒడెస్సాలోని ఆసుపత్రికి తరలించాయి. ఈ ఘటనలో ఉక్రెయిన్ పైలట్‌తో పాటు మరికొందరు మరణించినట్లు అధికారులు వెల్లడించారు. ఈ నౌకలో మొత్తం ఐదుగురు భారతీయులు ఉన్నట్లు భారత విదేశాంగ శాఖ ధ్రువీకరించింది. వారిలో నలుగురు దుర్మరణం పాలవ్వగా, మరొకరు తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఉక్రెయిన్‌లోని భారత రాయబార కార్యాలయం స్థానిక అధికారులతో సమన్వయం చేసుకుంటూ బాధితులకు అవసరమైన సహాయ సహకారాలను అందిస్తోంది. "ఉక్రెయిన్‌లోని తాజా పరిస్థితులను తమ బృందం నిశితంగా పర్యవేక్షిస్తోందని, బాధితులకు అండగా నిలిచేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తున్నామని విదేశాంగ శాఖ పేర్కొంది. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, గాయపడిన వ్యక్తి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించింది.ఈ దాడిని భారత్ తీవ్రంగా ఖండించింది. "వాణిజ్య నౌకలను లక్ష్యంగా చేసుకోవడం, అమాయక పౌర సిబ్బంది ప్రాణాలను ప్రమాదంలోకి నెట్టడం, నౌకాయానం మరియు వాణిజ్య స్వేచ్ఛకు ఆటంకం కలిగించడం అత్యంత విచారకరం. ఇలాంటి దాడులు ఏమాత్రం ఆమోదయోగ్యం కావు" అని మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో స్పష్టం చేసింది.

## దశాబ్దాల మొండి సమస్యకు మంత్రి నారా లోకేశ్ శాశ్వత పరిష్కారం

మొదటిపేజీ తరువాయి – విద్య శాఖ మంత్రి నారా లోకేశ్ శాశ్వత పరిష్కారం చూపారు. ప్రభుత్వ భూముల్లో నివసిస్తున్న పేదలకు యాజమాన్య హక్కులు కల్పించే ప్రక్రియను వేగవంతం చేశారు. ఇందులో భాగంగా, 'మన ఇల్లు -- మన లోకేశ్' కార్యక్రమం కింద రెండో విడతలో సుమారు 3,000 కుటుంబాలకు ఈ నెల 21, 22 తేదీల్లో శాశ్వత పట్టాలు పంపిణీ చేసేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. మంగళగిరి నియోజకవర్గంలోని కొండవాలు, అటవీ, దేవాలయ భూముల్లో వేలాది కుటుంబాలు దశాబ్దాలుగా ఇళ్లు నిర్మించుకుని నివసిస్తున్నాయి. అయితే, ఆ స్థలాలపై వారికి ఎలాంటి చట్టబద్ధమైన హక్కులు లేకపోవడంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తమ ఆస్తులను పిల్లలకు బదిలీ చేయాలన్నా, అత్యవసరానికి రుణం పొందాలన్నా వీలుకాని దుస్థితి నెలకొంది. ఎన్నికల ప్రచారంలో ఈ సమస్యను గుర్తించిన లోకేశ్, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఆ మాట ప్రకారం, అధికారంలోకి వచ్చిన వెంటనే చర్యలు చేపట్టారు. ఈ ఏడాది ఏప్రిల్‌లోనే తొలి విడతలో భాగంగా రత్నాల చెరువు, యర్రబాలెం, నీరుకొండ వంటి ప్రాంతాల్లో 3,002 మందికి సుమారు రూ.1,000 కోట్ల విలువైన భూములపై శాశ్వత హక్కులు కల్పించారు. ప్రస్తుతం రెండో విడతలో భాగంగా మంగళగిరి డీజీపీ కార్యాలయం సమీపంలోని సీకే కన్వెన్షన్ హాలులో పట్టాల పంపిణీ కార్యక్రమం జరగనుంది. ఈ విడతలో అందించే పట్టాల మార్కెట్ విలువ కూడా సుమారు రూ.1,000 కోట్లు ఉంటుందని అంచనా.

**వివిధ కేటగిరీల కింద పట్టాల పంపిణీ:**

సెక్షన్ 22ఏ సమస్యకు పరిష్కారం: మంగళగిరి, నవులూరు గ్రామాల్లోని కొన్ని సర్వే నంబర్ల భూములు సెక్షన్ 22ఏ(1)(ఇ) కింద నిషేధిత ఆస్తుల జాబితాలో ఉండటంతో 1,622 నివాస గృహాల రిజిస్ట్రేషన్లు నిలిచిపోయాయి. ఈ నిషేధాన్ని తొలగిస్తూ, ఆర్డీవో ధ్రువీకరించిన 'ప్రాపర్టీ ఎంజాయ్‌మెంట్ సర్టిఫికెట్ల'ను మంత్రి లోకేశ్ లబ్ధిదారులకు అందజేయనున్నారు.

**స్టీల్ బ్రిడ్జ్ నిర్వాసితులకు పట్టాలు:** అమరావతిలో బకింగ్‌హామ్ కాలువపై స్టీల్ బ్రిడ్జ్ నిర్మాణంతో నిర్వాసితులైన 81 మందికి పునరావాసం కింద ఆత్మకూరు లేఅవుట్‌లో ప్లాట్లను కేటాయించారు. వీరికి సంబంధించిన పట్టాలను కూడా ఈ కార్యక్రమంలో పంపిణీ చేయనున్నారు.

**+.ా.వీం.చీశీ.30 కింద క్రమబద్ధీకరణ:** 150 చదరపు గజాల లోపు విస్తీర్ణంలో ఉన్న ప్రభుత్వ స్థలాలను క్రమబద్ధీకరిస్తూ 906 పట్టాలను సిద్ధం చేశారు. వీటిలో తాడేపల్లి మండలానికి 630, మంగళగిరి మండలానికి 276 పట్టాలు ఉన్నాయి. మొత్తంమీద, దశాబ్దాలుగా కాగితాలపై హక్కుల్లేక అభద్రతాభావంతో జీవిస్తున్న వేలాది కుటుంబాలకు మంత్రి లోకేశ్ చొరవతో శాశ్వత భరోసా లభించనుంది.

## ఏపీలో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు ప్రైవేటీకరణ చేస్తున్నారా?

మొదటిపేజీ తరువాయి – సులభతరమైన సేవలు అందించేందుకే 'రిజిస్ట్రేషన్ సేవా కేంద్రాలు' (=ాఖ) ఏర్పాటు చేస్తున్నామని, దీనిపై జరుగుతున్న దుష్ప్రచారాన్ని వాస్తవాలతో తిప్పికొట్టాలని అధికారులను ఆదేశించారు. సోమవారం సచివాలయంలోని ఆర్టీజీఎస్ కేంద్రంలో వివిధ శాఖల పనితీరుపై సీఎం సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో సబ్–రిజిస్ట్రార్ కార్యాలయాల ప్రైవేటీకరణ అంశం చర్చకు వచ్చింది. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. "ప్రజలకు మెరుగైన రిజిస్ట్రేషన్ సేవలు అందించడంలో ప్రభుత్వం కట్టుబడి ఉంది. రిజిస్ట్రేషన్ ప్రక్రియను మరింత సులభతరం చేసేందుకే రిజిస్ట్రేషన్ సేవా కేంద్రాలను స్థాపిస్తున్నాం. ఇది ఎంతమాత్రమూ ప్రైవేటీకరణ కాదు" అని తేల్చిచెప్పారు. డాక్యుమెంట్ రైటర్లు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, డాక్యుమెంట్ రైటర్ల ఉపాధికి ఇబ్బంది లేని విధంగా మార్గాలు చూపెడతామని చంద్రబాబు హామీ ఇచ్చారు. పాస్‌పోర్ట్ సేవా కేంద్రాల మాదిరిగానే ఈ కేంద్రాలు పనిచేస్తాయని, వాటి పనివిధానాన్ని ప్రజలకు వివరించాలని అధికారులకు సూచించారు. పాస్‌పోర్ట్ సేవా కేంద్రాల వల్ల ఆ ప్రక్రియ ఎంత సులువుగా మారిందో, రిజిస్ట్రేషన్ల ప్రక్రియ కూడా అదే విధంగా మారుతుందని ఆయన వివరించారు. కొంతమంది ఉద్దేశపూర్వకంగానే ఈ కేంద్రాలపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని చంద్రబాబు ఆరోపించారు. "వాస్తవాలను ప్రజలకు వివరించి, రిజిస్ట్రేషన్ సేవా కేంద్రాల వల్ల కలిగే ప్రయోజనాలను తెలియజేయాల్సిన బాధ్యత అధికారులదే. ఇక డాక్యుమెంట్ రైటర్లు కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. వారి ఉపాధికి ఎలాంటి నష్టం వాటిల్లకుండా ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషిస్తాం" అని భరోసా ఇచ్చారు.

**వివిధ అంశాలపై సీఎం కీలక ఆదేశాలు**

సమీక్షలో భాగంగా పలు ఇతర అంశాలపైనా ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేశారు. 'దీపం–2.0' పథకం లబ్ధిదారులకు సబ్సిడీ చెల్లింపులను క్రమబద్ధంగా చేపట్టాలని, వీలైతే నిర్దిష్ట తేదీల్లో చెల్లింపులు చేసేలా చూడాలని సూచించారు. పౌరసరఫరాల, ఆర్థిక శాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి, సాంకేతిక అంశాలను పరిశీలించి దీనిని అమలు చేయాలన్నారు. అదేవిధంగా, కేవలం ప్రభుత్వాన్ని, అధికారులను బద్నాం చేయాలనే ఉద్దేశంతో ప్రజాప్రయోజనం లేని ఫిర్యాదులు చేసే 'లిటిగెంట్ పిటిషనర్ల'ను గుర్తించి కౌన్సిలింగ్ ఇవ్వాలని చంద్రబాబు ఆదేశించారు. "రాష్ట్రవ్యాప్తంగా ఇలాంటి 81 మందిని గుర్తించాం. ఒక్కొక్కరు సగటున 246 పిటిషన్లు దాఖలు చేస్తున్నారు. వీరి వివరాలను జిల్లా కలెక్టర్లకు పంపాలి. ప్రజాప్రయోజనం ఉన్న పిటిషన్లను తప్పక పరిశీలించాలి, కానీ దురుద్దేశంతో వేసే వాటిని గుర్తించాలి" అని అన్నారు. ఆర్థికేతర ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలని, ఆర్థికపరమైన సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తామని తెలిపారు. ఈ ఏడాది ఎల్ నినో ప్రభావంతో రాష్ట్రంలో 49 శాతం వర్షపాత లోటు ఉందని, దీని ప్రభావాన్ని తగ్గించేందుకు ప్రత్యామ్నాయ వ్యూహాలు అన్వేషించాలని సీఎం సూచించారు. రైతుల్లో అవగాహన కల్పించి, మెట్ట పంటల సాగును ప్రోత్సహించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.

## పాకిస్థాన్‌ను చుట్టుముట్టిన ఆర్థిక సంక్షోభం

మొదటిపేజీ తరువాయి – ఆర్థిక వ్యవస్థ తీవ్ర ఒడిదొడుకులకు లోనుకావడంతో నిరుపేదల సంఖ్య ప్రమాదకర స్థాయిలో పెరిగిపోయింది. వరుస ఆర్థిక సంక్షోభాలు, అధిక ద్రవ్యోల్బణం, బలహీనమైన వృద్ధి రేటు వంటి కారణాలతో కుటుంబ ఆదాయాలు గణనీయంగా క్షీణించాయి. ఫలితంగా దేశ జనాభాలో దాదాపు 29 శాతం మంది పేదరిక రేఖకు దిగువన జీవిస్తున్నారని ఒక తాజా నివేదిక వెల్లడించింది. 2018–19లో 21.8 శాతంగా ఉన్న పేదరికం, 2024–25 నాటికి 28.9 శాతానికి చేరింది. అంటే కేవలం ఆరేళ్లలోనే పేదరికం 7 శాతం పెరిగింది. హౌస్‌హోల్డ్ ఇంటిగ్రేటెడ్ ఎకనామిక్ సర్వే (హెచ్‌ఐఈఎస్), పాకిస్థాన్ సోషల్ అండ్ లివింగ్ స్టాండర్డ్స్ మెజర్‌మెంట్ (పీఎస్‌ఎల్‌ఎం) డేటా ఆధారంగా 'డాన్' పత్రిక ఈ విశ్లేషణను ప్రచురించింది. దాదాపు ఆరేళ్ల విరామం తర్వాత విడుదలైన ఈ గణాంకాలు.. దేశం ఎదుర్కొన్న బహుళ సంక్షోభాల ప్రభావాన్ని స్పష్టం చేస్తున్నాయి. పట్టణ ప్రాంతాలతో పోలిస్తే గ్రామీణ ప్రాంతాలపై ఈ ప్రభావం మరింత తీవ్రంగా ఉంది. గ్రామీణ పాకిస్థాన్‌లో పేదరికం సుమారు 8 శాతం మేర పెరగగా, పట్టణ ప్రాంతాల్లో ఇది 6 శాతంగా నమోదైంది. పదేపదే తలెత్తిన చెల్లింపుల సంక్షోభం, కోవిడ్–19 మహమ్మారి, నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదల, దీర్ఘకాలిక స్థూల ఆర్థిక సర్దుబాట్లు వంటివి ఈ దుస్థితికి ప్రధాన కారణాలుగా నిలిచాయి. విశ్లేషకులు ఈ పరిస్థితిని జీవన ప్రమాణాల మెరుగుదల విషయంలో 'కోల్పోయిన దశాబ్దం'గా అభివర్ణిస్తున్నారు. గత రెండు సర్వేల మధ్య కాలంలో ద్రవ్యోల్బణాన్ని సర్దుబాటు చేసిన తర్వాత చూస్తే, సగటు కుటుంబ ఆదాయాలు, వినియోగం గణనీయంగా తగ్గినట్లు నివేదిక పేర్కొంది. ఆర్థిక వృద్ధి సానుకూలంగా ఉన్నప్పటికీ, పేదరికం పెరగడం ఆందోళన కలిగించే అంశం. ఈ వృద్ధి ఫలాలు ఎక్కువగా ఉన్నత ఆదాయ వర్గాలకే చేరాయని, దిగువ ఆదాయ వర్గాల వాస్తవ ఆదాయాలు, కొనుగోలు శక్తి తీవ్రంగా దెబ్బతిన్నాయని ఇది సూచిస్తోంది. పేద కుటుంబాలు ఎక్కువగా రోజువారీ వేతనాలపై ఆధారపడతాయి. అధిక ద్రవ్యోల్బణం, ఆర్థిక అంతరాయాల వల్ల ఈ వర్గాలే ఎక్కువగా నష్టపోయాయి. మరోవైపు, సంపన్న వర్గాలు రియల్ ఎస్టేట్, ఆర్థిక పెట్టుబడుల వంటి ఆస్తులను కలిగి ఉండటంతో, ధరల పెరుగుదల ప్రభావాన్ని తట్టుకోగలిగారు. దీంతో దేశంలో ఆదాయ అసమానతలు మరింత పెరిగాయి. ప్రస్తుత భౌగోళిక రాజకీయ అనిశ్చితులు, బాహ్య ఆర్థికపరమైన రిస్కుల మధ్య, పెరుగుతున్న పేదరికాన్ని, విస్తరిస్తున్న అసమానతలను పరిష్కరిస్తూనే ఆర్థిక వృద్ధిని కొనసాగించడం పాకిస్థాన్ ఆర్థిక వ్యవస్థకు పెను సవాలుగా మారింది.

## స్కైరూట్ విజయం వేళ.. రాహుల్ వయసుపై ప్రధాని మోదీ చురకలు

మొదటిపేజీ తరువాయి – ప్రయోగించిన హైదరాబాద్ స్టార్టప్ 'స్కైరూట్ ఏరోస్పేస్'ను అభినందిస్తూనే, రాహుల్ గాంధీ వయసును ఉద్దేశించి ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. సోమవారం పార్లమెంట్ సమావేశాల సందర్భంగా మీడియాతో మాట్లాడిన ప్రధాని, దేశం సాధించిన ఇటీవలి విజయాలను ప్రస్తావించారు. "భారత్ నుంచి తొలి ప్రైవేట్ రాకెట్‌ను ప్రయోగించిన స్కైరూట్ స్టార్టప్ బృందం సగటు వయసు కేవలం 28 ఏళ్లేనని నాకు తెలిసింది. ఇంతటి అతి పిన్న వయస్కులు ఈ ఘనతను సాధించారు. నేను ఇక్కడ 56 ఏళ్ల 'యువకుడి' గురించి మాట్లాడటం లేదు... రోదసిలో త్రివర్ణ పతాకాన్ని రెపరెపలాడించిన 28 ఏళ్ల యువత గురించి మాట్లాడుతున్నాను" అని మోదీ పేర్కొన్నారు. జూన్ మాసంలో 56వ ఏట అడుగుపెట్టిన రాహుల్ గాంధీని ఉద్దేశించే ప్రధాని ఈ వ్యాఖ్యలు చేసినట్లు స్పష్టమవుతోంది. హైదరాబాద్‌కు చెందిన స్కైరూట్ ఏరోస్పేస్ సంస్థ శనివారం 'విక్రమ్–1' రాకెట్‌ను విజయవంతంగా ప్రయోగించిన సంగతి తెలిసిందే. ఈ ప్రయోగం ద్వారా అమెరికా, చైనాల తర్వాత ప్రైవేట్ ఆర్బిటల్ ప్రయోగ సామర్థ్యాలను కలిగిన మూడో దేశంగా భారత్ రికార్డు సృష్టించింది. ప్రపంచవ్యాప్తంగా కేవలం కొన్ని దేశాలకు మాత్రమే పరిమితమైన ఈ ఘనతను భారత యువత సాధించడం దేశానికే గర్వకారణమని మోదీ కొనియాడారు. గత ఏడాది వర్షాకాల సమావేశాల కంటే ముందు ఓ భారత పౌరుడు అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి చేరుకున్న అంశాన్ని కూడా ప్రధాని ఈ సందర్భంగా గుర్తుచేశారు. పార్లమెంట్ సమావేశాలు అర్థవంతంగా, ఫలప్రదంగా సాగాలని, ప్రజా సమస్యలపై లోతైన చర్చలు జరగాలని ఆయన ఆకాంక్షించారు.

## పశ్చిమాసియా యుద్ధంలో మునిగిన ప్రపంచం



మొదటిపేజీ తరువాయి – నెట్టేసింది. అమెరికా వైమానిక దాడులు, ఇరాన్ ప్రతీకార దాడుల నడుమ హర్మూజ్ జలసంధి ద్వారా చమురు రవాణా ప్రస్తుతం యుద్ధానికి ముందు నాటితో పోలిస్తే సుమారు మూడింట రెండు వంతులకు చేరుకుందని ట్రంప్ ప్రభుత్వం తెలిపింది. అదే సమయంలో, ఇరాన్ ఈ ఘర్షణను మరింత విస్తృతం చేస్తూ సూయజ్ కాలువకు కూడా ముప్పు తలపెట్టే అవకాశం ఉందని నాటో మాజీ కమాండర్ హెచ్చరించారు. హర్మూజ్ జలసంధి ద్వారా రవాణా పూర్తిగా స్తంభించిపోయిందనే వార్తలను అమెరికా ఇంధన శాఖ మంత్రి క్రిస్ రైట్ తోసిపుచ్చారు. ప్రస్తుత సగటు ప్రకారం ఈ జలసంధి ద్వారా రోజుకు 70 మిలియన్ బారెళ్ల చమురు, బైపాస్ పైప్‌లైన్ల ద్వారా మరో 70 మిలియన్ బారెళ్ల చమురు సరఫరా అవుతోందని ఆయన వెల్లడించారు. గల్ఫ్ ప్రాంతం నుండి మొత్తం 140 మిలియన్ బారెళ్ల సరఫరా జరుగుతోందని, ఇది గత మార్చి నెలతో పోలిస్తే గణనీయంగా పెరిగిందని చెప్పారు. ఓడల సంఖ్య తగ్గినప్పటికీ, ప్రపంచ మార్కెట్‌కు కొరత లేకుండా చూడటానికి పెద్ద ట్యాంకర్లను ఉపయోగిస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. జోర్డాన్‌లోని అమెరికా సైనిక స్థావరంపై ఇరాన్ జరిపిన దాడిలో ఇద్దరు అమెరికా సైనికులు మరణించగా, మరొకరు గల్లంతయ్యారు. దీనికి ప్రతికారంగా అమెరికా దళాలు ఇరాన్‌పై సరికొత్త దాడులు జరిపాయి. ఇరాన్ సహకారం ఉన్నా లేకపోయినా ఈ జలసంధి ద్వారా రవాణాకు రక్షణ కల్పిస్తామని అమెరికా పేర్కొంది. అయితే డెమొక్రాటిక్ సెనేటర్ మార్క్ వార్నర్ ఈ అంచనాలను తప్పుపట్టారు. యుద్ధం కారణంగా వర్జీనియాలో పెట్రోల్ ధర గాలన్‌కు 2.81 డాలర్ల నుండి 4 డాలర్లకు, డీజిల్ ధర 5 డాలర్లకు పెరిగిందని, ఈ యుద్ధం ఒక పెద్ద విపత్తు అని ఆయన విమర్శించారు. నాటో మాజీ సుప్రీం అలైడ్ కమాండర్, రిటైర్డ్ అడ్మిరల్ జేమ్స్ స్టావ్రిడిస్ ఇరాన్ తదుపరి వ్యూహంపై సంచలన హెచ్చరికలు చేశారు. హర్మూజ్ జలసంధి మాత్రమే కాకుండా, పశ్చిమ ప్రాంతంలో ఉన్న హౌతీ తిరుగుబాటుదారులను వాడుకుని సూయజ్ కాలువను మూసివేయడానికి ఇరాన్ ప్రయత్నిస్తోందని అన్నారు. ఎర్రసముద్రం ఉత్తర సరిహద్దుకు సమీపంలో ఉన్న జోర్డాన్‌పై ఇటీవల జరిగిన దాడులకు, ఈ వ్యూహానికి సంబంధం ఉండవచ్చని ఆయన విశ్లేషించారు. ఇరాన్ కనుక సూయజ్ కాలువను అడ్డుకుంటే ప్రపంచ వాణిజ్యం కోలుకోలేని దెబ్బతింటుందని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## ఉద్ధవ్ ఠాక్రేకు భారీ షాక్
## ఆరుగురు ఎంపీలు షిండే వర్గంలో విలీనం

మొదటిపేజీ తరువాయి – ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలోని శివసేనలో విలీనం కావడానికి స్పీకర్ ఓం బిర్లా శనివారం అధికారికంగా ఆమోదం తెలిపారు. ఈ నిర్ణయం ఠాక్రే వర్గానికి రాజకీయంగా తీవ్ర నష్టం చేకూర్చింది. ఈ పరిణామంతో లోక్‌సభలో ఏక్‌నాథ్ షిండే వర్గం బలం 7 నుంచి 13కి పెరిగింది. అదే సమయంలో ఉద్ధవ్ ఠాక్రే వర్గం బలం కేవలం ముగ్గురు ఎంపీలకే పరిమితమైంది. దీనివల్ల సభలో అధికార ఎన్డీఏ కూటమి బలం 319కి చేరింది. జూలై 20 నుంచి పార్లమెంట్ సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో ఈ పరిణామం అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంది. గత జూన్ నెలలో శివసేన (యూబీటీ)కు చెందిన తొమ్మిది మంది ఎంపీలలో ఆరుగురు తిరుగుబాటు చేసిన విషయం తెలిసిందే. పార్టీ మౌలిక సిద్ధాంతాలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తోందని, కాంగ్రెస్‌లో విలీనం చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపిస్తూ వారు షిండే వర్గంలో చేరుతున్నట్లు ప్రకటించారు. ఈ క్రమంలోనే తమను షిండే వర్గంలో విలీనం చేయాలని కోరుతూ స్పీకర్‌కు వినతిపత్రం సమర్పించారు. మరోవైపు, పార్టీ ఫిరాయించిన ఆరుగురు ఎంపీలపై అనర్హత వేటు వేయాలని ఉద్ధవ్ ఠాక్రే స్పీకర్‌ను కోరారు. అయితే, పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం కింద అనర్హత వేటు నుంచి తప్పించుకోవడానికి అవసరమైన మూడింట రెండొంతుల మెజారిటీ (9 మందిలో 6 మంది) తమకు ఉందని రెబల్ ఎంపీలు వాదించారు. తాజాగా లోక్‌సభ టేబుల్ ఆఫీస్ జారీ చేసిన సర్క్యులర్‌లో, ఆరుగురు ఎంపీల విలీనాన్ని స్పీకర్ గుర్తించినట్లు అధికారికంగా వెల్లడించారు.

నిజం దృష్టి తెలుగు న్యూస్

మంగళవారం 21-07-2026

# వర్షం కోసం ప్రత్యేక పూజలు



వనపర్తి జిల్లా **జూలై 20 నిజం న్యూస్:** ఆత్మకూరు మండలంలోని మూలమల్ల గ్రామంలో వర్షం కోసం సోమవారం గ్రామస్తులు పెద్ద ఎత్తున ఏటి పోయి కృష్ణానది ప్రత్యేక పూజలు నిర్వహించి. కృష్ణానది జలాలు భజనలకు, కీర్తనలతో డప్పు వాయిద్యాల మధ్య కృష్ణానది జలాలను తీసుకొచ్చి గ్రామంలో కొలువైన శ్రీ శ్రీ శ్రీ పాండురంగ స్వామి, ఆంజనేయ స్వామి ఆలయంలో దేవుళ్లకు అభిషేకం చేశారు. వర్షాకాలంలో బాగా వర్షాలు కురిసి రైతులు అందరూ క్షేమంగా బాగుండాలని దీవించమని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రంగారెడ్డి, ఉప సర్పంచ్ అశోక్, శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ అధ్యక్షులు ఆనంద్ గౌడ్ శ్రీ శ్రీ పాండురంగ స్వామి ఆలయ పునర్నిర్మాణ కమిటీ అధ్యక్షులు యుగంధర్ రెడ్డి, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు శ్రీధర్ జోషి, భజన మండలి వెంకట్ రెడ్డి, సత్య రెడ్డి, గ్రామ పెద్దలు రాజశేఖర్ రెడ్డి, భీమన్న గ్రామ రైతులు పెద్దలు ప్రజలు పాల్గొన్నారు.

# రాష్ట్ర వైస్ చైర్మన్ వెంకటేశ్వర్లును అభినందించిన రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి..

భవిష్యత్ లో ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్ష..



**జూలై 20 నిజం న్యూస్:** టీపీసీసీ ఎస్సీ డిపార్ట్ మెంట్ రాష్ట్ర వైస్ చైర్మన్ గా నారపోగు వెంకటేశ్వర్లు నియామకం కావడం పట్ల రాష్ట్ర రెవెన్యూ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అభినందించారు. సోమవారం రాష్ట్ర సచివాలయంలో ఆయన మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా రాష్ట్ర వైస్ చైర్మన్ పదవి వచ్చిన సందర్భంగా మంత్రి ఆయనను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రంలో పదవికి ప్రత్యేక గుర్తింపు తీసుకురావాలని, భవిష్యత్తులో ఉన్నత పదవులను అధిరోహించాలని ఆకాంక్షించారు. అనంతరం ఇరువురు కొద్దిసేపు ఆప్యాయంగా పలకరించుకొని పలు విషయాలు మాట్లాడుకున్నారు. మంత్రి పొంగులేటికి వెంకటేశ్వర్లు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్ లో ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్ష టీపీసీసీ ఎస్సీ డిపార్ట్ మెంట్ రాష్ట్ర వైస్ చైర్మన్ గా నారపోగు వెంకటేశ్వర్లు నియామకం కావడం పట్ల రాష్ట్ర రెవెన్యూ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అభినందించారు. సోమవారం రాష్ట్ర సచివాలయంలో ఆయన మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా రాష్ట్ర వైస్ చైర్మన్ పదవి వచ్చిన సందర్భంగా మంత్రి ఆయనను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రంలో పదవికి ప్రత్యేక గుర్తింపు తీసుకురావాలని, భవిష్యత్తులో ఉన్నత పదవులను అధిరోహించాలని ఆకాంక్షించారు. అనంతరం ఇరువురు కొద్దిసేపు ఆప్యాయంగా పలకరించుకొని పలు విషయాలు మాట్లాడుకున్నారు. మంత్రి పొంగులేటికి వెంకటేశ్వర్లు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# దేవాలయాలను టార్గెట్‌గా చేసుకుని చోరీలకు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్

వరుస దేవాలయ చోరీల కేసులను ఛేదించిన వీ.ఎం. బంజర పోలీసులు వివరాలు వెల్లడించిన కల్లూరు ఏసీపీ వసుంధర యాదవ్



**జూలై 20 నిజం న్యూస్:** ఈలప్రోలు నరేంద్ర ఖమ్మం జిల్లా, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పలు దేవాలయాలను లక్ష్యంగా చేసుకుని వరుస చోరీలకు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర దొంగల ముఠాను ఖమ్మం జిల్లా వీ.ఎం. బంజర పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను కల్లూరు ఏసీపీ వసుంధర యాదవ్ మీడియాకు వెల్లడించారు. అరెస్టయిన నిందితులు షేక్ జానీ ఏ జానీ షరీఫ్ (తల్లాడ), పేరాల నరసింహారావు ఏ బాబీ (ఆంధ్రప్రదేశ్), లిఅర్వ ఉదయ్ కుమార్ (కొత్తగూడెం)లిగా గుర్తించారు. వీరు దేవాలయాల్లోని బంగారం, వెండి ఆభరణాలు, హుండీలను లక్ష్యంగా చేసుకుని పలు చోరీలకు పాల్పడినట్లు విచారణలో వెల్లడైందని తెలిపారు. నిందితుల వద్ద నుంచి 24 గ్రాముల బంగారం, 1.536 కిలోల వెండి ఆభరణాలు, ఒక కారు, ఒక మోటార్‌సైకిల్, అలాగే చోరీలకు ఉపయోగించిన ఇనుప రాడ్, సుత్తి, కటింగ్ ప్లేయర్, స్క్రూడ్రైవర్‌ను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలతో పాటు ఆంధ్రప్రదేశ్‌లోని పలు దేవాలయాల్లో జరిగిన చోరీలను ఈ ముఠానే చేసినట్లు దర్యాప్తులో తేలిందని ఏసీపీ తెలిపారు. నిందితులపై గతంలో కూడా పలు దొంగతనం, దోపిడీ కేసులు నమోదై ఉన్నాయని వెల్లడించారు. దేవాలయ కమిటీలు తగిన భద్రతా చర్యలు చేపట్టి, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని పోలీసులు సూచించారు. కేసులో మరింత దర్యాప్తు కొనసాగుతోందని తెలిపారు.

# కిడ్నీ సమస్యతో బాధపడుతున్న భిక్షపతిని పరామర్శించిన - రాణా ప్రతాప్ రెడ్డి



నర్సంపేట **జూలై 20 నిజం న్యూస్:** నియోజకవర్గం,నర్సంపేట పట్టానికి చెందిన సట్ల భిక్షపతి గారికి కిడ్నీ ఫెయిల్యూర్ జరిగిన విషయం తెలుసుకుని వారి ఇంటికి వెళ్లి భిక్షపతి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని,కిడ్నీ మార్పిడి కోసం హైదరాబాద్ లోని వైద్యులతో మాట్లాడుతాం అని హామీ ఇచ్చిన లిభారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డా॥ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి వారి వెంట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్,జూలూరి మనీష్, అచ్చ దయాకర్,కొంకిస విఘ్నేష్,నూనె రంజిత్ ,బానోత్ రాజేందర్,చిలువేరు అన్వేష్,గోస్కుల సందీప్,తరుణ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# పాకాల చెరువు వాటర్ వదలక పోతే నర్సంపేటలో ఎమ్మెల్యేను తిరగనీయం అని చెప్పిన రైతులు



**జూలై 20 నిజం న్యూస్:** నర్సంపేట ఆర్డీవోకు రైతుల నిరసన సెగ..లినర్సంపేట ఆర్డీవోను అడ్డుకున్న రైతులు..ఖానాపురం రైతు వేదికలో రైతుల నిరసన పాకాల చెరువులోకి గోదావరి నీటిని విడుదల చేయాలని.. పాకల ఆయకట్టు రైతులకు నీళ్ల ఇవ్వాలని.. ఖానాపురం రైతు వేదికలో నిర్వహించిన రైతు సదస్సులో నిరసన తెలియజేసిన పాకాల ఆయకట్టు రైతులు..

# అంగన్వాడీ కేంద్రాలు మొదటి పాఠశాలలు, తొలి గురువులు అంగన్వాడీ టీచర్స్

డాక్టర్ అనితా రెడ్డి



హనుమ కొండ (ప్రతినిధి), **జూలై 20 నిజం న్యూస్:** అంగన్వాడి కేంద్రాలు మొదటి పాఠశాలలు గురువులు అంగన్వాడీ టీచర్స్ అని శాయంపేట అంగన్వాడి టీచర్ కుడాక్టర్ అనిత రెడ్డి తెలిపారు. అనురాగ్ హెల్పింగ్ సొసైటీ చైర్మన్ కా కతీయ విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యులు డాక్టర్ అనితా రెడ్డి సోమవారం హన్మకొండ శాయంపేట అంగన్వాడీ కేంద్రం సందర్శించి పిల్లల బాగోగులు అంగన్వాడి సిబ్బందినిఅడిగితెలుసుకొనిపిల్లల కోసంతీసుకువచ్చినబొమ్మలు, ఆట వస్తువులు పిల్లలకు అందించారు. అనంతరం ఆమె వారితో పాటు ఆటలు ఆడుతూ పిల్లలను సంతోష పెట్టారు, ఈ సందర్భంగా డాక్టర్ అనితా రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం చిన్న పిల్లల అభివృద్ధికి అంగన్వాడీ కేంద్రాలు ఏర్పాటు చేశారు.ప్రవేటు డే కేర్ సెంటర్ల కంటే ఎంతో చక్కగా ఉన్నాయని వాటిని వినియోగించుకోవాలని సూచించారు. పిల్లలు సెంటర్ కి చక్కగా రావాలంటే బొమ్మలు ఎంతో ఆకర్షించి వారు వచ్చేలా చేస్తాయని అందుకే పిల్లలకు బొమ్మలు అందించానని అన్నారు,అంగన్వాడీ కేంద్రాలు మొదటి పాఠశాలలు, తొలి గురువులు అంగన్వాడీ టీచర్స్ అని, అంత స్థానంలో ఉన్న టీచర్స్ ఆటపాటలతో చదువు చెప్పాలని, అమ్మలా ప్రేమ ని పంచుతూ మంచి మాటలు మంచిఅలవాట్లుమంచినడవడిక నేర్పించాలని ఆమె అంగన్వాడి సిబ్బందికి సూచించారు.ప్రభుత్వ పథకాలకు ప్రజల సహకారం ఉంటే సమాజం, తోటివారు అభివృద్ధి చెందుతారని అందుకే ప్రతి ఒక్కరూ తమకు తోచిన సాయం చేయాలని అన్నారు, ఈ కార్యక్రమం లో డాక్టర్ అనితా రెడ్డి, అంగన్వాడీ టీచర్, ప్రైమరీ సూల్ హెడ్ మాస్టర్ ఉప్పలయ్య, తల్లులు, పిల్లలు

# సరిహద్దు ప్రాంతాల్లో నేరాల నియంత్రణకు సమన్వయమే కీలకం: సైబరాబాద్ సీపీ

గోల్కొండ రిసార్ట్‌లో సైబరాబాద్ పోలీస్ ఆధ్వర్యంలో సరిహద్దు నేరాల సమన్వయ సమావేశం



**నిజం న్యూస్ సైబరాబాద్, జూలై 20:** సరిహద్దు ప్రాంతాల్లో నేరాల నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణ, పోలీసు శాఖల మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో గోల్కొండ రిసార్ట్‌లో బోర్డర్ క్రైమ్ కోఆర్డినేషన్ మీటింగ్ నిర్వహించారు. ఈ సమావేశానికి సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎం. రమేష్, ఐపీఎస్ అధ్యక్షత వహించగా, హైదరాబాద్, ఫ్యూచర్ సిటీ, సంగారెడ్డి, మెదక్, తదితర సరిహద్దు కమిషనరేట్లు, జిల్లాల పోలీసు అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎం. రమేష్, ఐపీఎస్ మాట్లాడుతూ, సరిహద్దు ప్రాంతాల్లో జరిగే నేరాలను అరికట్టడంలో పోలీసు శాఖల మధ్య సమన్వయం, వేగవంతమైన సమాచార మార్పిడి, సంయుక్త కార్యాచరణ అత్యంత కీలకమని అన్నారు. ఒక కమిషనరేట్ లేదా జిల్లా పరిధిలో నేరానికి పాల్పడి మరో ప్రాంతానికి పారిపోయే నేరస్థులను గుర్తించి, త్వరితగతిన పట్టుకోవడానికి పరస్పర సహకారం ఎంతో అవసరమని పేర్కొన్నారు. సాంకేతిక పరిజ్ఞానం, సీసీటీవీ నెట్‌వర్క్, ఇంటెలిజెన్స్ సమాచారాన్ని సమర్థవంతంగా వినియోగించి నేరాల నియంత్రణలో మరింత మెరుగైన ఫలితాలు సాధించాలని సూచించారు. అలాగే రౌడీ షీటర్లు, చరిత్ర కలిగిన నేరస్తులు, అంతర్‌రాష్ట్ర ముఠాలు, సైబర్ నేరస్థులపై నిరంతర నిఘా కొనసాగించాలని, ప్రతి సరిహద్దు పోలీసు యూనిట్ పరస్పరం సమాచారాన్ని వెంటనే పంచుకుంటూ సమన్వయంతో పనిచేయాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో లా అండ్ ఆర్డర్, క్రైమ్, ట్రాఫిక్, స్పెషల్ ఆపరేషన్స్ టీమ్ (ఎస్ఓటీ), స్పెషల్ బ్రాంచ్, సైబర్ క్రైమ్ తదితర విభాగాల పనితీరును సమగ్రంగా సమీక్షించారు. ఆయా విభాగాల అధికారులు తమ పరిధిలోని ప్రస్తుత పరిస్థితులు, ఎదురవుతున్న సవాళ్లు, నేరాల నియంత్రణకు చేపట్టాల్సిన చర్యలు, పరస్పర సమన్వయాన్ని బలోపేతం చేసే అంశాలపై ప్రజెంటేషన్లు ఇచ్చి, కార్యాచరణ ప్రణాళికలు మరియు అమలు వ్యూహాలను సమావేశంలో వివరించారు. రౌడీ షీటర్లు, చరిత్ర కలిగిన నేరస్తులు, అంతర్‌రాష్ట్ర ముఠాల కదలికలపై సమాచార మార్పిడి, సంయుక్త చెక్‌పోస్టులు, పెట్రోలింగ్, వాట్సాప్ గ్రూపుల ద్వారా తక్షణ సమాచార వినిమయం, మిస్సింగ్ వ్యక్తులు, గుర్తుతెలియని మృతదేహాల వివరాల భాగస్వామ్యం, సీసీటీవీ కవరేజ్ విస్తరణ, సైబర్ నేరాలపై సమన్వయం, వీఐపీ బందోబస్తు, మతపరమైన పండుగలు, భారీ కార్యక్రమాల సందర్భంగా ట్రాఫిక్ నిర్వహణ, సామాజిక ఉద్రిక్తతల నివారణ, సహజ విపత్తుల సమయంలో సంయుక్త చర్యలు వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సమావేశంలో సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డా. ఎం. రమేష్, ఐపీఎస్., జాయింట్ సీపీ (ట్రాఫిక్) సన్‌ప్రీత్ సింగ్, హైదరాబాద్ జాయింట్ సీపీ (ట్రాఫిక్) జోయెల్ డావిస్, ఐపీఎస్., కూకట్‌పల్లి డీసీపీ రితిరాజ్, ఐపీఎస్., కుత్బుల్లాపూర్ డీసీపీ ఎన్. కోటి రెడ్డి, ఐపీఎస్., శేరిలింగంపల్లి డీసీపీ సి. హెచ్. శ్రీనివాస్, ఐపీఎస్., ట్రాఫిక్ డీసీపీ ఐ శేషాద్రిని రెడ్డి, ఐపీఎస్., డీసీపీ (క్రైమ్స్) ముత్యం రెడ్డి, డీసీపీ (స్పెషల్ బ్రాంచ్) వై.వి.ఎస్. సుధీంద్ర, డీసీపీ (మహిళా, శిశు భద్రత విభాగం) సృజన కరణం, డీసీపీ (సైబర్ క్రైమ్స్) పుష్ప, రోడ్ సేఫ్టీ విభాగం అధికారులు, మేడ్చల్ ఎస్ఓటీ (ఎస్ఓటీ) డీసీపీ, ఎస్ఓటీ డీసీపీ శోభన్ కుమార్, ట్రాఫిక్ డీసీపీ--2 రవికుమార్, వివిధ సరిహద్దు కమిషనరేట్లు, జిల్లాల పోలీసు అధికారులు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



# 'ప్రెస్ ఫ్రీడమ్ పేరిట మీ ఇష్టం వచ్చినట్టు చేస్తారా?'- ఢిల్లీ హైకోర్టు

**నిజం న్యూస్ హైదరాబాద్ జూలై 20:** పత్రికా స్వేచ్ఛ ఎంత ముఖ్యమో, మీడియా బాధ్యత కూడా అంతే ముఖ్యమని ఢిల్లీ హైకోర్టు స్పష్టం చేసింది. ప్రస్తుతం మొబైల్ ఫోన్, మైక్రోఫోన్ ఉంటే ఎవరైనా తమను తాము "రిపోర్టర్"గా ప్రకటించుకుంటున్నారని, అయితే వారిలో చాలా మందికి శిక్షణ, వృత్తిపరమైన జవాబుదారీతనం లేదని కోర్టు వ్యాఖ్యానించింది. ఓ యూట్యూబ్ ఛానల్ కోసం పనిచేస్తున్న ఇద్దరు ఫ్రీలాన్స్ రిపోర్టర్లపై దాడి కేసులో ఇద్దరు నిందితులకు బెయిల్ మంజూరు చేస్తూ జస్టిస్ గిరీష్ కథ్‌పాలియా ఈ వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీలోని సీమాపురి ప్రాంతంలో అనుమతి లేకుండా నిర్మించారని ఆరోపణలు ఉన్న ఓ ప్రార్థనా స్థలం వద్ద వీడియో చిత్రీకరణ చేశారు. దీంతో స్థానికులు ఆగ్రహించి వారిని తరిమారు. వాళ్లు వెళ్లి ఓ బస్సు ఎక్కారు. స్థానికులు కూడా అదే బస్సు ఎక్కి ఆ రిపోర్టర్లను చితకబాదారు. అలా కొట్టిన వారిలో చాలామందిపై కేసులు నమోదు అయినా ఓ ఇద్దర్ని మాత్రం పోలీసులు అరెస్ట్ చేశారు. వాళ్లకు బెయిల్ ఇచ్చే విషయమై కోర్టులో విచారణ జరిగింది. విచారణ సందర్భంగా ఈ ఘటనను లి"ప్రెస్ స్వేచ్ఛపై దాడి"లిగా అభివర్ణించిన ప్రాసిక్యూషన్ వాదనను కోర్టు పూర్తిగా అంగీకరించలేదు. బాధితులు గుర్తింపు పొందిన మీడియా సంస్థలకు చెందిన వారు కాదని కోర్టు గమనించింది. అలాగే ఈ ఘటనలో నిందితుల పాత్ర పూర్తిగా స్పష్టంగా లేదని పేర్కొంటూ వారికి బెయిల్ మంజూరు చేసింది. సోషల్ మీడియా, డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌ల విస్తరణతో మీడియా రంగంపై ఎక్కడా నియంత్రణ లేకుండా పోయిందని, ఈ రంగం అస్తవ్యస్థంగా తయారైందని కోర్టు ఆందోళన వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలో ప్రెస్ స్వేచ్ఛను కాపాడుతూనే వృత్తిపరమైన జవాబుదారీతనం, నైతిక ప్రమాణాలు, చట్టపాలనను నిర్ధారించేలా తగిన నియంత్రణ వ్యవస్థను రూపొందించే అంశాన్ని చట్టసభలు పరిశీలించాల్సిన సమయం వచ్చిందని జస్టిస్ కథ్‌పాలియా అభిప్రాయపడ్డారు. కోర్టు వ్యాఖ్యలు ప్రస్తుతం డిజిటల్ మీడియా, యూట్యూబ్ జర్నలిజం, మీడియా నియంత్రణపై దేశవ్యాప్తంగా చర్చకు దారితీసే అవకాశముందని నిపుణులు భావిస్తున్నారు.

# ఛత్రోన్ కీ గూంజ్' కార్యక్రమం విజయవంతం యువత గొంతుకకు కాంగ్రెస్ అండగా ఉంటుంది : బండి రమేష్




**నిజం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి, జూలై 20:** కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు భారత జాతీయ కాంగ్రెస్ , భారత యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో జేఎన్టీయూ ఆడిటోరియంలో నిర్వహించిన 'ఛత్రోన్ కీ గూంజ్' కార్యక్రమం యువత, విద్యార్థుల హోరెత్తించిన నినాదాల మధ్య అత్యంత విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన టీపీసీసీ ఉపాధ్యక్షులు, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ మాట్లాడుతూ, "ఇది యువ భారతం... యువత భవితనే దేశ భవిత" అని పేర్కొన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ విధానాల కారణంగా విద్యార్థుల భవిష్యత్తు ఆందోళనకరంగా మారిందని, విద్యా వ్యవస్థ తీవ్ర సంక్షోభంలోకి నెట్టబడిందని ఆయన విమర్శించారు. ప్రశ్నాపత్రాల లీకులు, నిరుద్యోగం, ఉన్నత విద్యలో అవకాశాల కొరత వంటి సమస్యలు యువత భవిష్యత్తును దెబ్బతీస్తున్నాయని అన్నారు. ఈ పరిస్థితులపై విద్యార్థులు, యువత పెద్ద ఎత్తున పోరాటం చేయాల్సిన అవసరం ఉందని, వారి హక్కుల సాధన కోసం రాహుల్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని బండి రమేష్ స్పష్టం చేశారు. ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి రాష్ట్ర నలుమూలల నుంచి వేలాది మంది విద్యార్థులు, యువతీ యువకులు, కాంగ్రెస్ నాయకులు, యువజన నాయకులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ జాతీయ అధ్యక్షులు వినోద్ జాకీర్, రాష్ట్ర అధ్యక్షులు వెంకటస్వామి, బల్మూర్ వెంకట్, తూము వేణు, నాగిరెడ్డి, పుష్ప రెడ్డి, గాలి బాలాజీ, శ్రీనివాస్ బాబు, సాయిబాబా చౌదరి, రంగమోహన్, గంధం రాజు, రాజేష్, శంకర్, పులి శివ గౌడ్, రామారావు, సునీల్, శ్రీకాంత్ పటేల్, మైఖేల్, బాలరాజు, సంధ్య రాణి, జ్యోతి, రమ్య తదితరులు పాల్గొన్నారు. విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం ఉద్యమిస్తుందని, యువత ఆశయాల సాధనకు ప్రతి అడుగులోనూ అండగా నిలుస్తుందని నాయకులు ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు.

# ఎల్-నినో ప్రభావ తీవ్రతను తగ్గించేందుకు ప్రత్యామ్నాయ కార్యాచరణ

ప్రణాళిక మెదక్ మరియు సంగారెడ్డి జిల్లా సమీక్ష సమావేశం

పాల్గొన్న కార్మిక శాఖ మంత్రి మరియు జిల్లా ఇన్చార్జి మంత్రి వివేక్ వెంకట స్వామి నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి

నారాయణఖేడ్ **జూలై 20 నిజం న్యూస్:** సంగారెడ్డి జిల్లాలో జరిగిన ఎల్-నినో ప్రభావ తీవ్రతను తగ్గించేందుకు మరియు ప్రత్యామ్నాయ కార్యాచరణ ప్రణాళికను సమర్థవంతంగా అమలు చేసేందుకు సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఈరోజు ఒక ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు.తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి మరియు ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి వర్యులు శ్రీ వివేక్ వెంకటస్వామి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్,ఎమ్మెల్సీ అంజి రెడ్డి ఉమ్మడి మెదక్ మరియు సంగారెడ్డి జిల్లాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

**నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల**




**సంజీవరెడ్డి గారు మాట్లాడుతూ.**



ఎల్-నినో వల్ల తలెత్తే వాతావరణ మార్పులను ఎదుర్కొనేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. తాగునీటి ఎద్దడి రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, వ్యవసాయ రంగానికి ఇబ్బంది కలగకుండా ప్రత్యామ్నాయ పంటల ప్రణాళికను సిద్ధం చేయాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వ యంత్రాంగం నిరంతరం అప్రమత్తంగా ఉండాలన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో తాగునీరు మరియు సాగునీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. నారాయణఖేడ్ నియోజకవర్గంతో పాటు ఉమ్మడి జిల్లా పరిధిలోని మారుమూల గ్రామాల్లో ప్రజలకు, రైతులకు అందుబాటులో ఉంటూ ప్రత్యామ్నాయ ప్రణాళికలను క్షేత్రస్థాయిలో వేగంగా అమలు చేయాలని అధికారులను కోరారు.ఈ సమీక్షా సమావేశంలో వివిధ ప్రభుత్వ శాఖల ముఖ్య అధికారులు , ప్రజా ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# తల్లిదండ్రులు పిల్లలను ప్రోత్సహించాలి

బ్లడ్ డొనేషన్ ఆర్గనైజర్ బచ్చు వెంకటేష్.



కరీంనగర్ **జూలై 20 నిజం న్యూస్:** కళ భారతిలో మిలీనియం శ్రీనివాస్ డాన్స్ అకాడమీ వారి నిర్వహించిన డాన్స్ ప్రోగ్రాంలో అందర్నీ ఆకర్షించిన సౌమిక, శ్రీనిక, వెస్టర్న్ కల్చర్ ఫోక్ డాన్స్ చాలా అద్భుతంగా పర్ఫామెన్స్ చేయడం జరిగింది. వారు లక్షట్ పేట్ వాస్తవ్యులు డాన్స్ టీచర్ నర్మదా వారికి మంచి డాన్స్ నేర్పించి ఇంకా మంచి ఉన్నత శిఖరాలకు వెళ్లే విధంగా చూడాలని అందరూ అభినందించారు. పిల్లల తల్లి తండ్రుల ప్రోత్సాహంతో ఇంకా రాబోయే రోజుల్లో ముందుకి వెళ్ళాలని కోరుకుంటున్నాం . ఈ కార్యక్రమంలో బ్లడ్ డొనేషన్ గ్రూప్ ఆర్గనైజర్ బచ్చు వెంకటేష్ వేల్పుల సుజిత్ కుమార్ శ్రీరాముల శివకృష్ణ మేనేజింగ్ డైరెక్టర్ డాన్స్ మాస్టర్ మిలీనియం శ్రీనివాస్ మరియు వాళ్ళ తల్లిదండ్రులు విజయలక్ష్మి మరియు డాన్స్ టీచర్ నర్మదా పాల్గొనడం జరిగింది. బ్లడ్ డొనేషన్ గ్రూప్ ఆర్గనైజర్ బచ్చువెంకటేష్ వేల్పుల సుజిత్ మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లల్ని ఇలాగే ప్రోత్సహించాలని పిల్లల్ని నృత్య కళ లలో ప్రోత్సహించాలని ఇలాంటి ప్రోగ్రాం కు మా గ్రూపు నుంచి ఎప్పుడు సపోర్ట్ ఉంటుందని మాట్లాడటం జరిగింది.

# మద్యం సేవించి వాహనం నడిపిన వ్యక్తికి 2 రోజులు జైలు శిక్ష...!






భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, **జూలై 20 నిజం న్యూస్:** అధికంగా మద్యం సేవించి డ్రంక్ అండ్ డ్రైవ్ లో దొరికిన వ్యక్తికి రెండురోజులు జైలు శిక్ష విధిస్తూ కొత్తగూడెం రెండవ అదనపు జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ బి.రవికుమార్ తీర్పు చెప్పారు. వివరాలు ఇలా.ములకలపల్లి సుందర్ నగర్ కీ చెందిన రవ్వ వినోద్ అధికంగా 210% మద్యం సేవించి సుజాతనగర్ పోలీసులకు 29/04/2026 న వెహికల్ చెకింగ్ లో పట్టుబడ్డాడు సుజాతనగర్ ఎస్సై యం. రమాదేవి కేసు నమోదు చేసి కోర్టులో చార్జీ షీట్ దాఖలు చేశారు.సదరు డ్రంకరు కోర్టులో నేరము ఒప్పుకున్నందున రెండు రోజుల జైలు శిక్ష విధిస్తూ జడ్జి గారు తీర్పు చెప్పారు. (సుజాతనగర్ కోర్టు డ్యూటీ ఆఫీసర్ ఏ.మోహన్ రావు సహకరించారు.మద్యం సేవించి వాహనాలు నడిపే వారిని ఎట్టి పరిస్థితుల్లో సహించేది లేదని కొత్తగూడెం రెండవ అదనపు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ బి రవికుమార్ గారు గట్టిగా వార్నింగ్ ఇవ్వడం జరిగిందిలి.

# సావాసం



"అమ్మగారూ.."రాజమ్మ పిలుపుతో, చేనంతా కలియ చూస్తున్న జానకమ్మ ఉలిక్కిపడింది. "ఈ మిరప చేను మాదే అమ్మగారూ! అరెకరం ఉంటది. మిర్చి ఏరడానికి కూలి మడుసులు దొరుకుతలేరు. అందరి తోటలు ఇప్పుడే కోతకొస్తయి కదా! గందుకని కైకిలికి కొద్దిమందే దొరికింద్రు" అన్నది రాజమ్మ. మిరప తోటలో ఎర్రగా పండిన మిరపపండ్లు ఎంతో ఆనందాన్ని, ఆహ్లాదాన్ని కలిగిస్తున్నాయి. ఊరికి దగ్గరలోనే ఉన్నది ఆ చేను. "ఏం పని లేకుండ, ఇంటికాడ ఉత్తగనే కూసుంటే ఏం తోస్తది అమ్మగారూ! పాత ఇసయాలన్నీ యాదికొచ్చి గుబులైతుంటది. జర గిట్ల అటు, ఇటు తిరుగుతా ఉంటే మదికి కాస్త ఊరట వస్తది. గందుకనే నిన్ను ఇక్కడికి తోలుకొచ్చిన" అన్నది రాజమ్మ. లింగాపురం చిన్న గ్రామం. అతని కుమారుడైన వరదాచార్యులు కూడా తండ్రితోపాటు గుడికి వెళ్లేవాడు. అలా వెళుతూ అర్చకత్వం, పౌరోహిత్యం నేర్చుకున్నాడు. ఆ ఊరిలో శ్రీవైష్ణవుల కుటుంబాలు, బ్రాహ్మణుల కుటుంబాలు మరో నాలుగు ఉన్నాయి. కాలక్రమేణా దొర ఏర్పాటు చేసిన గుడిమాన్యం, ఊరి రాజకీయాలలో హరించుకుపోయింది. తిరువెంగళాచార్యుల అనంతరం వరదాచార్యులు అర్చకత్వానికి వచ్చేసరికి.. గుడికి వచ్చే ఆదాయం శూన్యమైపోయింది. గుడిలో రోజూ దీపం ముట్టించాలన్నా.. వరదాచార్యులే తన చేతి చమురు వదిలించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. వరదాచార్యులకు జానకమ్మతో వివాహం జరిగిన తర్వాత, కుటుంబ జరుగుబాటే కష్టమైపోయింది. గుడి అర్చకత్వంతోను, పౌరోహిత్యంతోను, ఒక కుటుంబం జీవించగలగడం చాలా కష్టమని అనుభవపూర్వకంగా తెలుసుకున్నారు. ఈలోగా కొడుకు వెంకటాచార్యులు, కూతురు గోదాదేవి జన్మించారు. "ఏమండీ! ఈ అర్చకత్వంతో మనం బతకడం, పిల్లలను చదివించుకోవడం కష్టం అవుతూ ఉంది కదండీ. మన ఊర్లో ఉన్న మన బంధువులు, బ్రాహ్మణ కుటుంబాలు కూడా పట్నానికి వలస పోతున్నారు కదండీ. మనం కూడా పట్నానికి వెళ్లి బతుకుదెరువు వెతుకుందామండీ" అంటూ బతిమిలాడింది జానకమ్మ. "ఈ వరదరాజ స్వామి గుడి, అర్చకత్వం మా తండ్రిగారి కోరిక మేరకు మన కుటుంబానికి లభించిన అదృష్టం. ఇదంతా వదిలేసి, ఇప్పుడు అర్ధంతరంగా వెళ్లిపోతే ఆయన ఆత్మ శాంతిస్తుందంటావా జానకీ " అన్నాడు వరదాచార్యులు. "ఆత్మల శాంతికోసం ఆలోచిస్తే, మన ఆత్మారాముడు ఎలా శాంతిస్తాడండీ? పిల్లలకు రెండు పూటలా కడుపునిండా తిండి పెట్టుకోవాలి కదా? పట్నంలో ఏదో ఒక పని చేసుకొని బతకవచ్చు. ఈ అరుపులకు, అలికిడికి రాజమ్మ బయటికి వచ్చింది. "ఏమైందిరా మల్లిగా! అయ్యగారికి ఏమైంది?" అడిగింది రాజమ్మ. "ఏమోనత్తా! గంట కొట్టుకుంటా కొట్టుకుంటా గట్లనే పక్కకు ఒరిగిపోయిండు. ఎంత పిలిచినా పలుకుతలేడు" అన్నాడు మల్లిగాడు. "అమ్మగారూ పద.. పొయ్యి చూద్దాం" అంటూ జానకమ్మను తీసుకొని వెళ్లింది రాజమ్మ. గుడిలో అచేతనంగా పడి ఉన్నాడు వరదాచార్యులు. రాజమ్మ మల్లిగాణ్ని పంపించి, ఆ ఊర్లో ఉన్న ఆర్ఎంపీ డాక్టరును పిలిపించింది.

డాక్టర్ వచ్చి పరీక్షించాడు.

"ఇది పక్షవాతం స్ట్రోక్ లాగా ఉన్నదమ్మా ! పక్కూరు గవర్నమెంట్ ఆసుపత్రికి తీసుకుపోండి" అని చెప్పి వెళ్లిపోయాడు. రాజమ్మ తన భర్తను పిలిపించి, బండి కట్టించి.. అయ్యగారిని పక్కూరు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లింది. జానకమ్మ అంటే రాజమ్మకు చాలా ఇష్టం. ఇద్దరూ దాదాపు ఒకే ఈడువారు. దాదాపు ఒకే సంవత్సరం పెళ్లయి అత్తగారింటికి వచ్చారు. ఆ ఇద్దరి మధ్య స్నేహం బాగా అల్లుకుపోయింది. జానకమ్మ శ్రీవైష్ణవుల ఇంటిపిల్ల కాబట్టి.. రాజమ్మ ఆమెను ఎప్పుడూ గౌరవంగా 'అమ్మగారూ' అని పిలిస్తే.. జానకమ్మ ఆప్యాయంగా 'రాజమ్మా!' అని పిలిచేది. రాజమ్మ సహకారంతో వరదాచార్యులకు చికిత్స చేయించింది జానకమ్మ. అతనికి పక్షవాతం అని డాక్టర్లు చెప్పారు. మంచంలో ఉలుకుపలుకు లేకుండా పడి ఉన్న చెట్టంత మనిషిని చూస్తుంటే గుండెలు ఆర్చుకుపోతున్నాయి జానకమ్మకు. ఇంట్లో తిరుగుతున్న ఇద్దరు చిన్నపిల్లలను చూస్తూ ఏం చేయాలో, జీవితాన్ని ఎలా గడపాలో తెలియక దుఃఖ సముద్రంలో మునిగిపోయింది. పూజారి అక్షతలు చల్లి ఆశీర్వచనాలు పలికేవాడు. ఆ సందర్భంలో ఆ భక్తులలో కనిపించే గౌరవ మర్యాదలు చూస్తున్న వెంకటాచారికి, తన తండ్రి ఎంతో గొప్పవాడని, సాక్షాత్తూ భగవంతుడే అన్న తలంపు కలిగేది. తాము ఎంతో గొప్పవాళ్లం కాబట్టే, అలా గౌరవిస్తున్నారని భావన కలిగేది. కానీ, పక్షవాతం వచ్చి మంచాన పడిన తండ్రిని చూస్తూ ఉంటే.. అమ్మ కూలికి వెళ్లి తెచ్చిన జొన్న గటకతో కడుపులు నింపి, ఆకలి తీర్చుకుంటూ ఉంటే.. జీవితంలో మరోకోణం కూడా ఉంటుందని వెంకటాచార్యులకు అర్థమైంది. ఈ గింజలు గట్క వొండు. అయ్యగారికి, ఈ పిల్లలకు ఇంత తినిపించు. బాధపడతా కూసుంటే ఆకలి తీరదు కదా అమ్మా" అంటూ ఓదార్చి వెళ్లిపోయింది రాజమ్మ.

అప్పటికి రెండు రోజులైంది ఆ ఇంట్లో పొయ్యి రాజేసి. జానకమ్మకు ఆ గింజలే అమృతం లాగా అనిపించింది. జొన్న గటక తినడం పిల్లలకు ఎంతో కష్టమైంది. కొడుకు వెంకటాచార్యులు జొన్న గటక చూసి.. "అమ్మా! ఇది మనం తినే అన్నంలాగా లేదు కదమ్మా" అంటూ మొహం విరిచాడు. "నాన్నగారికి ఆరోగ్యం తొందరగా నయం కావాలంటే.. ఈ ఆహారమే ఇవ్వాలని డాక్టరు చెప్పాడు బాబూ. మరి నాన్నగారికి త్వరగా నయం కావాలి కదా నాన్నా" అంటూ నచ్చచెప్పింది జానకమ్మ. కష్టాల ఊబిలో ఉన్న జానకమ్మకు ఎలాగైనా సహాయం చేయాలని అనుకున్నది రాజమ్మ. కానీ ఏం చేయాలో అర్థం కాలేదు. అదే విషయం తన భర్తతో మాట్లాడింది. అతడి సలహా నచ్చింది ఆమెకు.

మర్నాడు రాజమ్మ తాను చేనుకు వెళ్లేటప్పుడు..

"జానకమ్మ గారూ! నాతోపాటు చేనుకు పోదాం రా. ఊరికెనే ఇంట్ల కూసుంటే గుబులుగ ఉంటది" అంటూ తనవెంట చేనుకు తీసుకెళ్లింది. అక్కడ ఒక గంట తర్వాత జానకమ్మకు విసుగు అనిపించింది. రాజమ్మ ఒక గంప తెచ్చి జానకమ్మకు ఇచ్చింది. "నాకు కాస్త సాయం చెయ్యండి అమ్మగారూ! ఈ పండు మిరపకాయలు తెంపి బుట్టలో వెయ్యి. ఏదో పని చేస్తా ఉంటే.. మనసు తెరిపిన పడుతది కదా!" అని ప్రోత్సహించింది. చేనులో కూలోళ్లను చూస్తూ కూర్చుంటే, నిజంగానే విసుగు చెందిన జానకమ్మకు.. కాస్త ఏదైనా పని చేస్తుంటే బావుండు అనిపించింది. తనుకూడా వాళ్లతో పాటు కూలి పనికి వెళుతున్నానని. కానీ, ఆ పని కూడా చేయకపోతే, ఆ కాసిన్ని తిండి గింజలు కూడా దొరకవనే సత్యం కూడా అవగతమైంది ఆమెకు.

ఆ విధంగా జానకమ్మను తన పరిధిలోకి తీసుకొచ్చుకున్నది రాజమ్మ.

"మీలాంటి పెద్దోల్లకు సాయపడితే మాకు పోయిన జన్మల పాపాలు పోతాయట తల్లీ" అంటూ జానకమ్మను తనవెంట కూలికి తీసుకొని పోయేది రాజమ్మ. కాలచక్రం తిరిగి పోయింది. వెంకటాచార్యులు చదువు పూర్తయ్యాక.. ప్రభుత్వ ఉద్యోగం దొరికింది. హాస్పిటల్లో రాజమ్మను చూడ్డానికి వెళ్లిన జానకమ్మ.. తన కిడ్నీని రాజమ్మకు ఇస్తానని చెప్పింది. డాక్టర్లు పరీక్ష చేసి.. ఆమె కిడ్నీ సరిపోతుందని చెప్పారు. కానీ, జానకమ్మకు ఇంట్లోంచి వ్యతిరేకత ప్రారంభమైంది.

వరదాచార్యులు, అతని వియ్యంకుడు పరమేశం దీనిని వ్యతిరేకించారు.

"తక్కువ కులం వాళ్లతో సహవాసం చేయడమే దోషం. నిత్యాగ్ని హోత్రంలాంటి మన శ్రీ వైష్ణవ కుటుంబాలకు, ఆ తక్కువ కులం వాళ్లతో సావాసం ఏమిటి? ఇంతకాలం అడిగేవాళ్లు లేరనేగా! ఇప్పుడు ఈ ఇంటికి పిల్లనిచ్చిన వ్యక్తిగా నేనందుకు ఒప్పుకోను. అసలు ఆ తక్కువ కులం వాళ్లతో స్నేహమే నాకు ఇష్టం లేదు. మనవి సంశ్రయణాలు చేసిన సంప్రదాయ కుటుంబాలు. నిత్యం పూజలు, పునస్కారాలు చేసే శ్రీ వైష్ణవులం. ఈ కుల భ్రష్టతకు నేను ఒప్పుకోను. మనవాళ్లు కిడ్నీలు కూడా అలాంటి వారికి ఇవ్వకూడదు" అంటూ ఒంటికాలు మీద లేచాడు పరమేశం. తన బిడ్డను వెంకటాచార్యులకు ఇచ్చి పెళ్లి చేశాడు కాబట్టి.. ఆ విధంగా తన ఆధిక్యతను నిలుపుకోవాలని అతని ప్రయత్నం. నివ్వెరపోయిన జానకమ్మ.. వెంకటాచార్యుల వైపు చూసింది. ఆమె కళ్లలో నీళ్లు లేవు. గత కాలంలో తాము పడిన కష్టం, రాజమ్మతో ఆమె స్నేహం, రాజమ్మ చేసిన సహాయ సహకారాలు అన్నీ కనిపించాయి వెంకటాచార్యులకు. నెమ్మదిగా లేచి వచ్చి, తల్లి భుజం మీద చేయి వేశాడు. తల్లిని దగ్గరికి పొదువుకున్నాడు. ఆమె నుదుట ముద్దు పెట్టుకున్నాడు.

"మామయ్యా! మీ ఆరాటంలో అర్థం ఉన్నది. కానీ మానవత్వం లేదు. మా నాన్నగారికి జబ్బు చేసి, మంచాన పడి ఉన్న రోజున..ఈ విషయంలో మా అమ్మ ఏ నిర్ణయం తీసుకుంటే, దానికి అందరం బద్ధులమై ఉండాలి. ఇష్టం లేనివాళ్లు ఇప్పుడే వెళ్లిపోవచ్చు" అన్నాడు వెంకటాచారి ప్రశాంతంగా.

తూటాల్లాగా వెలువడిన ఆ మాటలలో ఒక నిర్దిష్టమైన నిర్ణయం కనిపించింది. పరిమళ లోపలికి వెళ్లి బ్యాగు తెచ్చి తండ్రికి ఇచ్చి.. గుమ్మం దాకా సాగనంపి వచ్చింది. చెట్టంత కొడుకు నీకు అండగ ఉన్నడు. ఏడవకుండ్రి. కండ్లు తుడ్సుకోండి!" అన్నది రాజమ్మ. "నీ సావాసమే నాకు కొండంత అండ రాజమ్మా!" అంటూ చీర కొంగుతో కళ్లు తుడుచుకున్నది జానకమ్మ.


నెల్లుట్ల రుక్మిణి

కష్టాల్లో ఉన్నవారికి ఎలాగైనా సాయం చేయాలనే తపన.. మానవ జీవితానికి విలువను తీసుకొస్తుంది. అలాంటి తపనతో ఉన్న ఓ నిరుపేద స్నేహితురాలికి, ఆమె ఆప్యాయతకు, స్నేహబంధానికి, సామాజిక అంతరాలు అడ్డురావని చెప్పే కథ.. 'సావాసం'. రచయిత్రి నెల్లుట్ల రుక్మిణి. మనుషులను, జీవితాలను, ప్రకృతిని పరిశీలించడం.. చిన్నప్పటినుంచే అలవాటు చేసుకున్నారు. 50 ఏళ్ల కింద.. ఇల్లెందు క్రాంతి స్కూలు ప్రిన్సిపాల్‌గా పని చేసినప్పుడు.. పేద విద్యార్థులకు ఉచితంగా విద్యాబోధన చేసేవారు. ఆ పిల్లల తల్లిదండ్రులతో కలిగిన పరిచయం.. వీరిలో కథలు రాయాలనే తలంపునకు కారణమైంది. వారు చెప్పిన జీవిత వెతలనే, కథలుగా మలిచేందుకు ప్రయత్నించారు. వీరు రాసిన పలు కథలు.. కొత్తగూడెం రేడియో కేంద్రంలో మూడేళ్లపాటు ప్రసారమయ్యాయి. అనేక కథలు వివిధ పత్రికలలో ప్రచురితమయ్యాయి. 'వెన్నెల పూలు' బాలగేయ సంపుటి, 'బతుకు ఎతలు' కథల సంపుటిని ముద్రించారు. అనేక బహుమతులు, అవార్డులు, సన్మానాలు అందుకున్నారు. నిర్మాతగా.. శ్రీ వెంకటేశ్వర మహత్యం, ఈ రాత్రి గడిస్తే చాలు చిత్రాలను నిర్మించారు.


## ఈ ఐదు నగరాలు ప్రపంచంలోనే సంపన్నమైనవి.. అన్ని సౌకర్యాలకు నెలవు..











ప్రపంచవ్యాప్తంగా అనేక నగరాలు ఉన్నాయి. వీటిలో కొన్ని పర్యాటక రంగంలో బెస్ట్, కొన్ని టెక్నాలజీలో బెస్ట్. అయితే చాల సిటీస్ మంచి జీవన వైవిధ్యం కలిగి ఉన్నాయి. అలాగే ప్రపంచంలో సంపన్న నగరాలు కూడా ఉన్నాయి. అయితే ప్రపంచవ్యాప్తంగా అనేక మందికి విద్య, ఉద్యోగంతో పాటు అన్ని అనువైన సౌకర్యాల అందించే నగరాలు కొన్ని మాత్రమే ఉన్నాయి. వాటిలో టాప్ 5 నగరాలూ ఏంటి.? ఈ స్టోరీలో తెలుసుకుందామా..

**న్యూయార్క్ నగరం,** యూనిట్ స్టేట్స్ అఫ్ అమెరికాలోని న్యూయార్క్ ఇప్పటికీ అగ్రస్థానంలో ఉంది. ఇది చాలా మంది బిలియనీర్లకు నిలయం. బలమైన ఫైనాన్స్, రియల్ ఎస్టేట్, టెక్ మార్కెట్‌ను కలిగి ఉంది. ప్రపంచ దేశాల నుంచి చాలామంది ప్రజలు ఇక్కడికి జాబ్స్ చేయడానికి వస్తారు.

**టోక్యో, జపాన్:** టోక్యో ఆసియాలో బలమైన నగరంగా మిగిలిపోయింది, అనేక ధనిక కుటుంబాలు, కంపెనీలు ఇక్కడ ఉన్నాయి. ఇక్కడ పాత సంస్కృతి, కొత్త వ్యాపారం మిశ్రమంగా ఉన్నాయి. జపాన్ ఎప్పుడు టెక్నాలజీలో ప్రపంచదేశాల అన్నింటికంటే ముందే ఉంటుంది.

**శాన్ ఫ్రాన్సిస్కో బే ఏరియా,** సిలికాన్ వ్యాలీతో సహా బే ఏరియా ఇప్పటికీ గూగుల్, ఆపిల్, ఫేస్‌బుక్ వంటి టెక్ దిగ్గజాలకు కేంద్రంగా ఉంది. ఇక్కడ చాలా మంది టెక్, స్టార్టప్‌లలో పనిచేస్తున్నారు. ఈ ప్రాంతం లక్షాధికారులతో నిండి ఉంది.

**లండన్,** లండన్ ఒక ప్రపంచ ఆర్థిక కేంద్రం. అనేక మంది సంపన్నులకు నిలయం. దీనికి బ్యాంకింగ్, ఫ్యాషన్, రియల్ ఎస్టేట్‌తో బలమైన సంబంధాలు ఉన్నాయి. ఈ నగరం విద్యారంగానికి ప్రసిద్ధ చెందింది. భారత్ సహా అనేక దేశాల విద్యార్థులు ఈ సిటీకి చదువుకోవడానికి వెళ్తారు.

**సింగపూర్:** సింగపూర్ ఆసియాలో ఒక పెద్ద ధన కేంద్రంగా మారింది. దాని తక్కువ పన్నులు, శుభ్రమైన వ్యవస్థ, బలమైన బ్యాంకింగ్ దీనిని ధనవంతులు, వ్యాపారాలకు అనువైనదిగా చేస్తాయి. తక్కువ పన్ను కారణం అనేక దేశాల ప్రజలు ఇక్కడకి పని కోసం వెళ్తుంటారు.

## మజ్జిగలో చిటికెడు ఇంగువ కలిపి తాగితే ఏం జరుగుతుందో తెలుసా..?









మజ్జిగతో కలిగే లాభాలేంటో దాదాపు ప్రతి ఒక్కరికీ తెలిసిందే, అయితే, మజ్జిగని నేరుగా తాగే బదులు ఓ పదార్థం కలిపి తాగితే బోలెడన్నీ లాభాలు ఉన్నాయని ఆయుర్వేద ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఇంగువ శరీరంలో ఎసిడిటీని తగ్గిస్తుంది. ఇంగువ ఇమ్యూనిటీని బలపరుస్తుంది. రోజూ ఉదయం ఖాళీ కడుపుతో మజ్జిగ తాగితే ఇంగువ తాగితే చాలా మంచిది. ఇంగువలో రోగ నిరోధకత, యాంటీ ఆక్సిడెంట్లు చాలా ఎక్కువ. ఇంగువతో బీపి తగ్గుతుంది. రక్త ప్రసరణ మెరుగ్గా మారుతుంది. రక్తం గడ్డకట్టడం లాంటి సమస్యలు ఉండవు. దీని వల్ల స్ట్రోక్, గుండె సమస్యలు, ప్రమాదకర సమస్యలు రావు. ఇంకా మరెన్నో లాభాలు ఉన్నాయని అవన్నీ తెలియాలంటే.. పూర్తి వివరాల్లోకి వెళ్లాల్సిందే...

మజ్జిగలో ఇంగువ కలుపుకుని తాగితే జీర్ణక్రియకు అద్భుతంగా ఉపయోగపడుతుంది. మజ్జిగలో కొద్దిగా ఇంగువ కలుపుకుని తాగితే గ్యాస్, ఉబ్బరం, ఎసిడిటీ సమస్యలు తగ్గుతాయి. పరగడుపున మజ్జిగ తాగితే చాలా మంచిది. జీర్ణ వ్యవస్థను మెరుగుపరుస్తుంది. ఇంగువ కలిపితే మరింత ఉపయోగం. ఇంగువ కలిపి తాగితే చాలా ప్రయోజనకరంగా పనిచేస్తుందని నిపుణులు చెబుతున్నారు.

గ్లాసు మజ్జిగలో 50-80 కేలరీలు ఉంటాయి. నెమ్మదిగా కరగడం వల్ల కడుపు నిండుగా ఉన్నట్టుంటుంది. మజ్జిగలో ప్రో బయోటిక్స్ పెద్దమొత్తంలో ఉంటాయి. జీర్ణ సంబంధిత సమస్యలను దూరం చేస్తాయి. బరువు తగ్గించే ఉపయోగపడుతుంది.




గ్లాసు మజ్జిగలో 50-80 కేలరీలు ఉంటాయి. నెమ్మదిగా కరగడం వల్ల కడుపు నిండుగా ఉన్నట్టుంటుంది. మజ్జిగలో ప్రో బయోటిక్స్ పెద్దమొత్తంలో ఉంటాయి. జీర్ణ సంబంధిత సమస్యలను దూరం చేస్తాయి. బరువు తగ్గించేందుకు ఉపయోగపడుతుంది.

మజ్జిగలో జీర్ణవ్యవస్థ మెరుగుపర్చే ప్రో బయోటిక్స్ పుష్కలంగా ఉంటాయి. ఇంగువ జీర్ణశక్తికి సంబంధించిన సమస్యలకు మందుగా పని చేస్తుంది. భోజనం చేసిన తరువాత చిటికెడు ఇంగువ, చిటికెడు ఉప్పును మజ్జిగలో కలిపి తీసుకుంటే పొట్టలో గ్యాస్ సమస్య గ్గుతుంది. దీనివల్ల ఆహారం చక్కగా జీర్ణమవుతుంది.

మజ్జిగలోని లాక్టోస్ కొంతమందికి అలర్జీలు, జీర్ణ సమస్యలకి కారణమవుతుంది. దీని వల్ల కొంతమందికి కడుపునొప్పి, విరోచనాలు, గ్యాస్ వంటి సమస్యలు వస్తాయి. కడుపు నొప్పి, విరోచనాలను తగ్గించడానికి కొద్దిగా ఇంగువ కలిపి తీసుకుంటే మంచిది. మెరుగైన జీర్ణక్రియతో పాటు ఆరోగ్యం బాగుంటుంది.

మ్మిరి కూడా తగ్గుతుందని నిపుణులు చెబుతున్నారు. ఆరోగ్య



సమస్యలుంటే దీర్ఘకాలిక వ్యాధుల మందులు తీస్నుకునేవాళ్లు మజ్జిగ ఇంగువ తాగకూడదు.

ఇంగువ కలిపిన మజ్జిగ తీసుకోవటం వల్ల జీర్ణక్రియ మెరుగ్గా మారుతుంది. కడుపు నిండుగా ఉంటుంది. దీంతో అనారోగ్యకర ఆహారం ఎక్కువగా తినకుండా ఉంటారు. ఈ కారణంగానే బరువు తగ్గుతారు. ఈ రెండింటిని కలిపి తీసుకుంటే మహిళల్లో పీరియడ్స్ టైమ్‌లో వచ్చే నొప్పి, తిమ్మిరి కూడా తగ్గుతుందని నిపుణులు చెబుతున్నారు. ఆరోగ్య సమస్యలుంటే దీర్ఘకాలిక వ్యాధుల మందులు తీస్నుకునేవాళ్లు మజ్జిగ ఇంగువ తాగకూడదు.

## మీ ఇంట్లో దోమలు ఎక్కువగా ఉన్నాయా..? ఈ నాచురల్ టిప్స్‌ను పాటించండి చాలు..!

వర్షాకాలం వచ్చేసింది. సీజనల్ వ్యాధులు ఇప్పటికే చాలా మందికి వస్తున్నాయి. ఈ సీజన్ లో దోమలు కూడా దాడి చేసేందుకు సిద్ధమవుతున్నాయి. ఇలాంటి వాతావరణం ఉంటే దోమలు వృద్ధి చెందడం చాలా సులభతరం అవుతుంది. దీంతో దోమలు పుట్టలు పుట్టలుగా తయారై మన ఇండ్లలోకి వచ్చి మనపై దాడి చేస్తాయి. రాత్రి, పగలు తేడా లేకుండా మన రక్తాన్ని పీల్చి పిప్పి చేస్తుంటాయి. దీంతో మనకు అనేక విష జ్వరాలు, ఇన్‌ఫెక్షన్లు వస్తుంటాయి. అయితే కొన్ని రకాల సహజసిద్ధమైన చిట్కాలను పాటిస్తే దోమల బెడద ఉండదు. దోమలను తరిమి కొట్టవచ్చు. అందుకు ఏం చేయాలో ఇప్పుడు తెలుసుకుందాం. దోమలను తరమాలంటే ముందుగా దోమలు లేకుండా చూడాలి. ఇంటి చుట్టు పక్కల లేదా ఇంట్లో నీరు నిల్వ ఉండకుండా చేయాలి. దోమలకు ఇవే ఆవాసాలు కనుక నీరు ఎక్కడా నిల్వ ఉండకుండా చేయాలి.



### ఆయిల్స్..

చెత్తను కూడా శుభ్రం చేయాలి. ఎప్పటికప్పుడు పారిశుధ్య కార్మికులకు చెత్తను అందించాలి. ఇక దోమలను తరిమేందుకు యూకలిప్టస్ ఆయిల్ అద్భుతంగా పనిచేస్తుంది. ఒక స్ప్రే బాటిల్‌లో కొన్ని నీళ్లను తీసుకుని అందులో కొన్ని చుక్కల యూకలిప్టస్ ఆయిల్ వేయాలి. తరువాత బాగా కలపాలి. దీన్ని దోమలు ఉన్న చోట స్ప్రే చేయాలి. దీంతో దోమలు పారిపోతాయి. సిట్రొనెల్లా ఆయిల్ కూడా ఇలాగే అద్భుతంగా పనిచేస్తుంది. దీన్ని కూడా నీటిలో కలిపి ఉపయోగించాలి. దోమలను తరిమి కొట్టడంలో వేప నూనె కూడా అద్భుతంగానే పనిచేస్తుంది. మార్కెట్‌లో మనకు పలు రకాల ఎసెన్షియల్ ఆయిల్స్ లభిస్తాయి. ఇవన్నీ కూడా దోమలను తరిమికొట్టగలవు. లావెండర్ ఆయిల్, పెప్పర్ మింట్ ఆయిల్, టీ ట్రీ ఆయిల్, క్లోవ్ ఆయిల్, సినామన్ ఆయిల్, సోయాబీన్ ఆయిల్.. ఇలా పలు రకాల ఆయిల్స్ లభిస్తాయి. వీటిలో ఏ ఆయిల్‌ను వాడినా కూడా ఎంతగానో ఉపయోగం ఉంటుంది.

### మొక్కలు..

దోమలను తరిమికొట్టాలంటే మీ ఇంట్లో కొన్ని రకాల ఇండోర్ మొక్కలను పెంచుకోవాలి. సిట్రొనెల్లా గ్రాస్ అని పిలవబడే ఓ రకమైన గడ్డిని ఇంట్లో పెంచాలి. ఇది మస్కిటో రీపెల్లెంట్ గుణాలను కలిగి ఉంటుంది. దీని వాసన దోమలకు నచ్చదు. దోమలను తరిమి కొడుతుంది. ఈ మొక్క నిమ్మ వాసన వస్తుంది. అందుకనే దోమలు పారిపోతాయి. లావెండర్ అనే మొక్కను ఇంట్లో పెంచుతున్నా కూడా దోమల నుంచి రక్షణ లభిస్తుంది. ఈ మొక్క నుంచి వచ్చే వాసన కూడా దోమలకు పడదు. దోమలు దూరంగా పారిపోతాయి. తులసి మొక్క ఉన్న ఇంట్లోకి దోమలు రావని చెబుతారు. కనుక తులసి మొక్కను కూడా పెంచుకోవాలి. బంతి పూల మొక్కలను ఇంట్లో లేదా ఇంటి ఆవరణలో పెంచితే దోమల బెడద నుంచి రక్షణ లభిస్తుంది. బంతిపూలు వెదజల్లే వాసన దోమలకు నచ్చదు. దోమలు దూరంగా పారిపోతాయి.

### ఈ చిట్కాలు కూడా..

పుదీనా మొక్కలను ఇంట్లో పెంచుతున్నా కూడా ఉపయోగం ఉంటుంది. పుదీనా ఆకుల నుంచి వచ్చే వాసన దోమలకు నచ్చదు. అవి దూరంగా పారిపోతాయి. లెమన్ బామ్ అనే మొక్కను పెంచుతున్నా కూడా ఎంతగానో ఉపయోగం ఉంటుంది. దీని నుంచి వచ్చే ఘాటైన నిమ్మ వాసన దోమలకు నచ్చదు. ఇది దోమలను పారిపోయేలా చేస్తుంది. అలాగే రోజ్‌మేరీ మొక్కలను కూడా ఇంట్లో పెంచుకోవచ్చు. ఇవి కూడా దోమల నుంచి రక్షణను అందిస్తాయి. కాట్నిప్, యూకలిప్టస్, వెల్లుల్లి మొక్కలను పెంచుతున్నా కూడా ఉపయోగం ఉంటుంది. ఇవన్నీ దోమలు రాకుండా చేస్తాయి. అలాగే ఒక పాత్రలో కొద్దిగా నీటిని తీసుకుని అందులో కొన్ని కర్పూరం బిళ్లలను వేసి గదిలో పెట్టాలి. దాని నుంచి వచ్చే వాసనకు కూడా దోమలు పారిపోతాయి. అలాగే ఒక నిమ్మకాయను అడ్డంగా కోసి అందులో లవంగాలను గుచ్చి గదిలో కిటికీలు లేదా దోమలు ఉండే ప్రాంతంలో పెట్టాలి. ఈ వాసనకు కూడా దోమలు పారిపోతాయి. ఇలా దోమలను తరిమి కొట్టవచ్చు.